విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 31 ఆగస్టు 2025 8 పేజీలు

తగ్గని గోదావరి అలజడి

- జలదిగ్బంధంలోనే 20 గ్రామాలు
- నెమ్మదిగా పెరుగుతున్న గోదావరి
- నిరంతరం అధికారుల పర్యవేక్షణ

విశాలాంధ్ర - వేలేరుపాడు : గత మూడు రోజులుగా పరుగులు పెట్టిన గోదావరి శనివారం సాయంత్రం కూడా నెమ్మదిగా పెరుగుతూ స్థానికుల్లో అలజడి రేపుతుంది. వందల ఎకరాల పంట భూములను పల్లపు ప్రాంతాలను ముంచెత్తుతూ మూడు రోజులుగా గోదావరి పెరుగుతూనే ఉంది. ఎద్దువాగు, పెద్దవాగు పోటెత్తడం వలన మండల ప్రధాన కేంద్రం నుండి పలు గ్రామాల ▶మిగతా 2లో..

దోపిడి ఇంత దారుణమా..!

- సీఎం పర్యటన వంకతో చేయని పనులకు బిల్లులా !
- పట్టణంలో చేయని జంగిల్ క్లియరెన్సుకు ఐదు లక్షలా...!
- అధికారుల నిర్వాకంపై మున్సిపల్ కౌన్సిల్ ఆగ్రహం
- అజెండాలో మూడవ అంశం వాయిదా వేస్తూ చైర్‌పర్సన్ ప్రకటన
- వాడివేడిగా పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - పెద్దాపురం : మున్సిపల్ ఖజనాను దోపిడి చెయ్యడానికి సీఎం పర్యటనను అడ్డుపెట్టుకుని అడ్డుగోలుగా చేయని పనులకు బిల్లులు పెడితే క్షమించేది లేదని పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ మండిపడింది. పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సీనియర్ కౌన్సిలర్ విణ్ణపు రాజశేఖర్, ఆరెళ్ళి నీ గ్రాఘవులు, పప్పల దుర్గారావు మాట్లాడుతూ పట్టణంలో సీఎం పర్యటన సమయంలో మున్సిపల్ ఖజానా నుంచి చేయని పనులకు బిల్లులు పెట్టటం సరికాదన్నారు. జంగిల్ క్లియరెన్స్ చేయని పనులకు ఐదు లక్షలు వేసారంటే అధికారుల తీరు మున్సిపల్ ఖజానా దోపిడి అర్ధమవుతోందంటూ మండిపడ్డారు. సత్వరమే బిల్లులు సరిచేసి తదుపరి సమావేశంలో క్షుణ్ణంగా బిల్లు పెట్టాలని, అప్పటి వరకు అజెండాలోని మూడవ అంశాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ రాజశేఖర్ మాట్లాడుతూ తమ వార్డులో మరిడమ్మ గుడివద్ద ఉన్న మనోజ్ చెరువు జంగిల్ క్లియరెన్స్కు రూ. 69 వేలు, దర్గా సెంటర్ నుంచి కొత్తపేట చెరువు వరకు రూ. 38 వేలు, ఏడిని రోడ్డు నుంచి గుర్రాల సెంటర్ వరకు రూ.88 వేలు మరిడమ్మ గుడి నుంచి దర్గా సెంటర్ వరకు రూ.4 వేలు, కొండయ్యపేట నుంచి ప్రసన్నాంజనేయ స్వామి గుడి వరకు రూ.30 వేలు, హెలిప్యాడ్ వద్ద లెవిలింగ్, జంగిల్ క్లియరన్సుకు రూ.88 వేలు వెరసీ ఇంగిల్ క్లియరన్స్, బెడ్జ్, వేస్ట్ మెయింటెనెన్స్కు రూ.5.40,000 బిల్లులు పెట్టారన్నారు. కౌన్సిలర్ నప్పల దుర్గారావు మాట్లా డుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి కమిషనర్ హాజరు కావాలని ఆయన ఉంటేనే సభ్యుల ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ▶మిగతా 2లో..

మురికికూపంలో కడియపులంక

- పడకేసిన పారిశుధ్యం
- నేటికీ బహిరంగ మలవిసర్జన
- దుర్వాసన వెదజల్లుతున్న పూల మార్కెట్
- అలంకారప్రాయంగా చెత్త నుండి సంపద కేంద్రం
- నిర్వహణా లోపంతో నిరుపయోగంగా సామూహిక మరుగుదొడ్లు

విశాలాంధ్ర - కడియం : త్వరలో పుష్కరాలు రాబోతున్నాయని, పుష్కరాలు నాటికి కడియం మండలంలోని కడియపులంక గ్రామం అంతా అద్దంలా ఉండాలని, టూరిజం హబ్ గా మార్పు చెందాలని, గ్రామాభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, వేదికల ద్వారా నాయకులు తరచూ చెబుతూ ఉంటారు. గత కొన్నేళ్లుగా నిర్మాణ పనులు మొదలు కాని "చిరంజీవి పార్కును" కూడా పూర్తి చేస్తామని, మురుగునీటి చెరువును సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని మరలా, మరలా హామీలు ఇస్తారు. అంతా ఆధ్యాత్మికం, ఆహ్లాదం అంటూ ఉంటారు. పచ్చని నర్సరీలతో ప్రకృతి అందాల సోయగాన్ని ప్రతిబింబిస్తున్న కడియపులంక, పర్యాటకులను ఆకట్టుకునేలా ఇక్కడ నర్సరీ రైతులు తీర్చిదిద్దాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సహకారం అందించేందుకు కృషి చేస్తామని కూడా నాయకులు తరచూ చెబుతుంటారు. ఒకరు, ఇద్దరు కాదు, ఒకటి, రెండు పర్యాయాలు కూడా కాదు, సందర్భానుసారంగా గ్రామానికి వచ్చే మంత్రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉన్నతాధికారులు సైతం చెప్పే మాటలు ఇవే!! వారి మాటలు అలా ఉంటే వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటాయి. మండలంలోని కడియపులంక గ్రామంలో పారిశుధ్యం పూర్తిగా క్షీణించింది. డ్రైన్లు పూడుకు పోయి మురికి కూపాలుగా మారి, కంపు కొడుతున్నాయి. పలు వీధుల్లో సిసి రోడ్లు నిర్మించినా, డ్రైన్లు లేకపోవడంతో అపారిశుధ్యం విలయ తాండవం చేస్తురంరది. గుడి, బడి, నివాస ప్రాంతాలు, రహదారులు, కాలువగట్లు, పంట కాలువలు తేడా లేకుండా గ్రామంలో పలుచోట్ల చెత్తకుప్పలు పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. గ్రామ జాతీయ రహదారిని అనుకుని ప్రవహిస్తున్న గోదావరి ప్రధాన పంట కాలవగట్లు, జాతీయ రహదారి చెంతన నేటికీ బహిరంగ మల విసర్జన చేయడం తో దుర్భరంగా మారాయి. పలు స్నానాలరేవులు కూడా చెత్త, మలవిసర్జనతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. అంతర్ రాష్ట్ర పూల మార్కెట్ (పాత, కొత్త) సమీపంలో పారిశుద్ధ్య పరిస్థితులు మరీ దారుణంగా ఉన్నాయి. అయినా పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా రోజులు గడిపేస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నారు. గ్రామంలో డ్రైనేజీలు వెంబడి దోమల మందు పిచికారీ చేయడం గానీ, బ్లీచింగ్ చల్లడం గానీ, పారిశుధ్య విషయంలో కనీసం చేపట్టాల్సిన చర్యలుగానీ, నెలలు తరబడి వెతికినా ▶మిగతా 2లో..

కలెక్టరేట్‌ను మార్కెట్ యార్డులోనే నిర్మించాలి

అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

విశాలాంధ్ర -భీమవరం: ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా భీమవరం నుంచి కలెక్టరేట్‌ను తరలించుకు పోతుంటే చూస్తూ ఊరుకోబోమని, ప్రజా పోరాటానికి సిద్ధమని, జీవో 124 ప్రకారం భీమవరం అగ్రికల్చరల్ మార్కెట్ యార్డులో గతంలో కేటాయించిన 20 ఎకరాల విస్తీర్ణంలోనే కలెక్టరేట్ నిర్మించాలని, దీనికి టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం ▶మిగతా 2లో..

జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు

విలేకరులతో కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజానీకం తలసరి ఆదాయాన్ని పెంచి జిల్లాను అన్ని రంగాలలో అభ్యుదయ, ప్రగతిపథంలో పయనింప చేయడానికి పలు అభివృద్ధి చర్యలకు శ్రీకారం చుట్టామని వీటిలో కొన్ని చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి గత ఏడాది పాలనలో చేపట్టిన పలు అభివృద్ధి అంశాలను విశదీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల కాలంగా పెండింగ్లో ఉన్న జాతీయ రహదారి 216 సమస్యలను కేవలం నాలుగు నెలల కాలవ్య వధిలో పరిష్కరించి క్లియర్ చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి రోడ్డు ప్యాచ్ వర్క్‌ల నిర్మాణం పూర్తియి పూర్తి స్థాయిలో రాకపోకలకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈదరపల్లి-నడిపూడి వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయని, రోడ్డు కిరువైపులా ఆక్రమణలు తొలగించి రెండు నెలల్లో జంక్షన్ల సుందరీకరణ పనులు పూర్తి చేయడం ద్వారా పూర్తిస్థాయి ▶మిగతా 4లో..

ముంపు బాధితులను ఆదుకోవాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: గోదావరి వరద కారణంగా ముంపునకు గురైన ప్రజలను తక్షణం ఆదుకోవాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోదావరి వరద కారణంగా ఎద్దువాగు పోటెత్తడం వలన కోయిదా, కట్కూరు, ఎడవల్లి, కాచారం, సిద్ధారం, టేకూరు, పూసుకుంది, తాళ్ళగొంది, టేకుపల్లి, భూరెడ్డిగూడెం, ఎర్రతొగు, చిట్టెంరెడ్డిపాలెం తదితర సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని తక్షణం రాకపోకలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జలదిగ్బంధంలో ఉన్న గ్రామాలకు నిత్యావసరాలతో పాటు కనీస వసతులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లోకి వరద వచ్చే అవకాశం ఉంటే ముందే పునరావాస ప్రాంతాలకు వారిని తరలించి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా త్రాగునీరు, భోజన వసతి వైద్యం అందించాల్సిన అవసరం ఉందని, వీటితో పాటు మౌలిక వసతులు కూడా కల్పించాలని కోరారు. వరద మరింత పెరిగితే మండలంలోని ముంపు ప్రభావం ఎక్కువవుతుందని, అందువలన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి వరదల వలన తరచూ ముంపు గ్రామ ప్రజలు ▶మిగతా 2లో..

మత్తు మందులపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహిస్తున్న దీక్ష మత్తుమందుల పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఎన్ ఎక్స్ టి జెన్ మైండ్స్ ఆఫీస్‌లో ఉద్యోగులకు మత్తుమందు లపై అవగా హనా కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. సైకాలజిస్ట్ టి. గంగాధరరెడ్డి మాట్లాడారు. సాఫ్ట్వేర్ ఉద్యోగులు పని ఒత్తిడి, నిద్ర లేమి వల్ల అలసటకు గురవుతున్నారన్నారు. వాటి నుంచి ఉపశమనం కోసం సిగరెట్, మందు, డ్రగ్స్ వంటి వాటికి కొందరు అలవాటు పడుతున్నారన్నారు.

ఒత్తిడి నియంత్రణకు యోగా, ధ్యానం వంటివి చేయాలని సూచించారు. కుటుంబంతో ఆనందంగా గడపాలని హితవు పలికారు.మద్యం అలవాటు తాత్కాలికంగా ఆనందాన్ని ఇస్తుందని,ఆ తర్వాత శాశ్వతంగా దుఃఖాన్ని కలిగిస్తుందని చెప్పారు. మీకు తెలిసిన వారైనా లేక మీ బంధువులు అయినా ఎక్కువగా మద్యం తీసుకుని ఇబ్బందిపడి కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టేవారు ఎవరైనా ఉంటే వారిని దీక్ష డ్రగ్ - డి - అడిక్షన్ సెంటర్‌లో చేర్పించాలని కోరారు. అక్కడ మద్యం, డ్రగ్స్ మానడానికి అవసరమైన మందులు, కౌన్సిలింగ్‌తో పాటు భోజన సదుపాయాలు ఉచితంగా అందిస్తు న్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ సిబ్బంది పి. నాగలక్ష్మి, పార్ల వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలో సీతంపేట బిసి బాలికల సంక్షేమ పాఠశాల వద్ద విద్యార్థినులకు కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ

వైద్యాధికారి సి. హెచ్. చక్రవర్తి కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 264 మందికి పరీక్షలు చేయగా 17 మంది దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి కళ్లజోళ్లకు ఏలూరు అంధత్వ సంస్థకు సమాచారం పంపారు.

ఈ సందర్భంగా బయ్యనగూడెం పి హెచ్ సి ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సరైన పోషకాహారం, ఆకు కూరలు, క్యారెట్, బీట్రూట్, కరివేపాకు, మునగాకు బాగా తీసుకోవటం వల్ల దృష్టి లోపాలు రావని, కంటి చూపు ఆరోగ్యంగా ఉంటుందని, లేకపోతే దగ్గర చూపు, దూరపు చూపు కనిపించవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి బాలికల సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ కె. జ్యోతి, సూపర్వైజర్ బాషా, హాస్టల్ వార్డెన్ కె. లక్ష్మి దుర్గ, స్టాఫ్ నర్స్ బి. రజిని, ఎమ్ ఎల్ హెచ్ పి చైతన్య,ఏ ఎన్ ఎమ్ పి ఉమ,ఆశ కోమలి తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులం యువతకు హెవీ డ్రైవింగ్ శిక్షణ

విశాలాంధ్ర-భీమవరం : పశ్చిమ గోదావరి జిల్లాలోని షెడ్యూల్డు కులములకు చెందిన యువతకు హెవీ మోటార్ వెహికల్ (హెచ్,ఎం, వి)డ్రైవింగ్ శిక్షణ యస్.సి కార్పోరేషన్ వారి సౌజన్యంతో (ఏపీఎస్ఆర్టీసీ) ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లా నుండి 5 మంది పురుషులు 5 మంది మహిళలు సహా మొత్తం 10 మంది అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు. గడువు ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 5 వరకు పొడిగించారు. అభ్యర్థులు భీమవరం కలెక్టరేట్‌లో వున్న సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయపు పని వేళలలో సంప్రదించి దరఖాస్తులు పొందవలసినదిగా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముక్కంటి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం పంచాయతీ కళ్యాణం పాడులో రెండు ట్రాన్స్ ఫార్మర్లు దొంగిలించటంపై ధర్మాజీగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. లింగపాలెం సబ్ స్టేషన్ ఏఈ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేశారు.ట్రాన్స్ ఫార్మర్లు దొంగిలించి వాటిని పగులు కొట్టి లోపల ఉన్న రాగి వైరును పట్టుకెళ్ళినట్లు పోలీసులు తెలిపారు.దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఆదుకోవాలి (1వ పేజీ తరువాయి)

కొండలు, గుట్టలపై తలదాచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. క్రమంగా పెరుగు తున్న గోదావరి ఇప్పటికే వందల ఎకరాల పంట భూమి మునిగిపోవడంతో పంటలు వెయ్యటానికి ఆలస్యం అవుతుందని, ఈ కారణంగా అధిక కుటుంబాలకు పని లేక కరువు ఏర్పడుతుం దన్నారు. ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రుద్రంకోట, కన్నాయిగుట్ట, రేపాకగొమ్ము, తాట్కూర్ గొమ్ము గ్రామాలకు వెళ్లే దారులు కూడా ముంపునకు గురయ్యాయని, వీరిని పునరావాసాలకు తరలించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నిర్మించాలి (1వ పేజీ తరువాయి)

తీర్మానించింది. కలెక్టరేట్ భీమవరం నుంచి ఉండి నియోజకవర్గంకు తరలిపోతుందన్న వార్తలపై భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, సంస్థలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మార్కెట్ యార్డు ఆవరణలోనే కలెక్టరేట్ ను నిర్మించకపోతే ప్రజా పోరుకు సిద్ధమని ప్రకటించింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, వైయస్ఆర్‌సీపీ నియోజకవర్గ కన్వీనర్ చినమిల్లి వెంకట రాయుడు, సీనియర్ వైసీపీ నర్సాపురం పార్లమెంటు కన్వీనర్ గూడూరి ఉమాబాల, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి మాట్లాడుతూ భీమవరం మార్కెట్ యార్డు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి వచ్చే రహదారులకు కనెక్టివిటీ ఉందని పట్టణంలోని బస్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ లకు దగ్గరగా కలెక్టరేట్ అందరికీ అనువుగా ఉందని పేర్కొన్నారు. భీమవరం మార్కెట్ యార్డు ప్రాంతాన్ని కాదని ఎవరికీ అనువు గాని పెదఅమిరం కు కలెక్టరేట్‌ను అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఎలా తరలించుకు పోతారని, ఇదే విషయంపై స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు భీమవరంలోనే రెండు, మూడు స్థలాలను ప్రతిపాదించడం కరెక్ట్ కాదని నాయకులు స్పష్టం చేశారు. పట్టణ నడిబొడ్డున మార్కెట్ యార్డులో 20 ఎకరాల స్థలం సిద్ధంగా ఉందని దానికి సంబంధించిన జీ.ఓ 124 సజీవంగా ఉందని, బడ్జెట్ మంజూరు అనుమతులు కూడా ఉన్నాయని ప్రజాభిప్రాయం మేరకు మార్కెట్ యార్డులోనే కలెక్టరేట్‌ను అతి త్వరలో ప్రారంభించాలని నాయకులు డిమాండ్ చేశారు. వైయస్ఆర్‌సీపీ నాయకులు కామన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పట్టణ సీపీఐ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, భీమవరం మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కార్యదర్శి లంక కృష్ణమూర్తి, జనసేన నాయకులు వదిలిపెట్టి రామకృష్ణ, బీఎస్పీ నాయకులు మురాల రత్నరాజు, మాజీ కౌన్సిలర్ భూసారపు సాయి సత్యనారాయణ, గంటా సుందర్ కుమార్, చిగురుపాటి స్వామి రాజు తదితరులు మాట్లాడారు.

కడియపులంక (1వ పేజీ తరువాయి)

కనిపించవని స్థానికులు ఆరోపిస్తున్నారు. తరచూ డ్రైన్లు పొంగిపొర్లడం, కొద్దిపాటి వర్షాలకే కొన్ని వీధులు జలమయం కావడం, పలుచోట్ల చెత్త కుప్పలు, మురుగునీరు నిల్వ ఉండి దోమలు విజృంభిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వలస కూలీలు, కష్టజీవులు అధికంగా ఉండే ఈ గ్రామంలో పారిశుధ్యలేమి కారణంగా ప్రజలు పగలు ఈగల మోత, రాత్రిళ్లు దోమల వాతలతో కంటిమీద కునుకు లేకుండా రోగాల బారిన పడుతున్నామని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ లోపం కారణంగా తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామం లోని పలువురు వ్యాపార దుకాణదారులు, టీ, జ్యూస్ షాపులు, హోటల్ నిర్వాహకులు, వ్యర్థాలను జాతీయ రహదారి, కాలువల వెంబడి డంప్ చేస్తున్నారు. అతి ముఖ్యంగా అంతర్రాష్ట్ర పూల మార్కెట్లో మిగిలిన పువ్వులు, వ్యర్థాలు నేరుగా ప్రధాన కాలువలు వెంబడి డంప్ చేస్తున్నారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న చెత్త నుండి సంపద కేంద్రం అలంకారప్రాయంగా, నిరుపయోగంగా దర్శనమిస్తుంది. దీనిపై కడియపులంకకు చెందిన మండల వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మెన్ ఈలి గోపాలరావు మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం అధ్వాన్నంగా, క్షీణ దశలో ఉందన్నారు. వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా, మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టాలని, తరచూ దోమలు మందు పిచికారీ, బ్లీచింగ్ చల్లాలని, పంచాయతీ పాలకవర్గం గ్రామ పారిశుధ్యం, అభివృద్ధి పై దృష్టిపెట్టాలని కోరుతున్నానన్నారు. కడియపులంక పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి అయినవిల్లి శ్రీనివాస్ ను వివరణ కోరగా 24 మంది కార్మికులతో, 5 ట్రాక్టర్ లతో పారిశుధ్య పనులు చేపడుతున్నామని, కొన్ని వీధుల్లో చెత్త సేకరణకు మినీ ట్రాక్టర్ లు, ట్రైసైకిళ్లు అవసరం కూడా ఉందన్నారు. వలస కూలీలు చెత్త సేకరణ సమయంలో ఇళ్ల వద్ద అందుబాటులో ఉండకపోవడం, అనంతరం వారు సమీపంలో చెత్త వేయడం కొంత ఇబ్బందికరంగా ఉందని అన్నారు. వృత్తి, వ్యాపార రీత్యా గ్రామంలో వ్యర్థాలు ఎక్కువని, సేకరణతో పాటు డంప్ చేయడం కూడా కొంత మేర కష్టంగా ఉందన్నారు. పాలక వర్గంతో చర్చించి చెత్త, వ్యర్థాలు డంప్ చేసేందుకు స్థల సేకరణకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు.

అలజడి (1వ పేజీ తరువాయి)

వైపు వెళ్లే రహదారులు ముంపునకు గురయ్యాయి. దీంతో కోయిదా, కట్కూరు, నార్లవరం, తిరుమలపురం, రుద్రంకోట, తాట్కూర్, గొమ్ము, రేపాకగొమ్ము పంచాయతీలలోని సుమారు 20 గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేవు. ఈ ఏడాది ఇప్పటికే పలుమార్లు ఎద్దువాగు పోటెత్తి ముంపు గ్రామ ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు రెండు రోజులపాటు గోదావరి వరద గంట గంటకు పెరుగుతూ స్థానికుల్లో భయాందోళన కలిగించింది. భద్రాచలం వద్ద గోదావరి పెరుగుదల నిలకడగా ఉన్నప్పటికీ మండలంలో నెమ్మదిగా వరద పెరుగుతూనే ఉంది. మండలంలోని గిరిజన గ్రామాలైన కోయిదా, కట్కూరు పంచాయతీలలోని ఎడవల్లి, కాచారం, టేకూరు, టేకుపల్లి, పూసుకుంది, తాళ్ళగొంది, టేకుపల్లి, భూరెడ్డిగూడెం, ఎర్రతొగు, చిట్టెంరెడ్డిపాలెం తదితర సుమారు 15 గ్రామాలు వర్షాకాలం మొదలైనప్పటి నుండి ఎద్దువాగు పోటెత్తడంతో రోజుల తరబడి రహదారి సౌకర్యం ఉండదం లేదు. ప్రతి అవసరానికి రావాల్సిన వారికి గోదావరి వరద అనేక ఇబ్బందులు కలగజేస్తుంది. ఇప్పటికైనా గోదావరి వరద తగ్గుముఖం పడితే ఎక్కువ నష్టాన్ని చూడాల్సి ఉంటుంది. పంట భూములు మరికొంత కాలం సాగు చేయడానికి సమయం పడుతుంది. ముంపు గ్రామాల్లోని ప్రజలకు గోదావరి సమాచారం తెలియజేస్తూ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-లింగపాలెం: వివాదాల పరిష్కారానికి లోక్ అదాలత్ అందు బాటులో ఉందని దీనిని

వినియోగించుకొని వివాదాలను పరిష్కరించుకోవా లని చింతలపూడి న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జి సి. హెచ్. మధుబాబు తెలిపారు. ముడిచర్లలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో చట్టాలపై అవగాహన కల్పిస్తూ సివిల్ జడ్జి సూచనలు చేశారు. వివాదాల వల్ల ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా నష్టపోతారని వివాదాలు తలెత్తిన ప్పుడు ఉభయ వర్గాలు సామరస్యంగా పరిష్కరించు కోవాలని తెలిపారు. వివాదాల పరిష్కారానికి న్యాయస్థానాల ద్వారా ఏర్పాటు చేస్తున్న లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలని కోరారు. బాలికల సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని అన్నారు. బాలికలను చదివించాలని, సమాజంలో వీరు ఉన్నత స్థానంలో నిలబడేలా సహకారం అందించాలని తెలిపారు. చట్టా లను గౌరవించి చట్టబద్ధంగా ప్రతి ఒక్కరూ జీవనం సాగించాలని తెలిపారు. ఈసదస్సులో తహసీల్దార్ నజీముల్లాషా, ధర్మాజీ గూడెం ఎస్ఐ వెంకన్న బాబు, ముడిచర్ల సర్పంచ్ రమాదేవి,వివిధ శాఖల అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవ సహాయ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీసులో న్యాయ సేవ సహాయ కేంద్రాన్ని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికందర్ భాష శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమస్యలను ఎలా పరిష్కరించు కోవాలో తెలియ

జేశారు. సీనియర్ సిటిజన్స్ చట్టం గురించి తెలిపారు. బాల్యవివాహాలు, చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల వచ్చే తీవ్ర పరిణామాల గురించి వివరించారు. ఈ సదస్సులో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బానో, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శిరిగినీడి విజయకృష్ణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శివరామకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ విశాలి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆది ప్రసాద్ పాల్గొన్నారు. ఈ న్యాయ సేవా కేంద్రానికి ఇ. ప్రవీణ్ ప్రకాష్ న్యాయవాదిగా, ఎస్.చక్రధర్‌ను పారా లీగల్ వలంటీర్‌గా నియమించారు. ప్రతి శనివారం ఆర్డీఓ కార్యాల యంలో అందు బాటులో ఉంటారని తెలిపారు. ఈ సదస్సులో అడ్వకేట్లు, అంగ న్వాడీ టీచర్లు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు బాల్యవివాహాలు, చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల వచ్చే తీవ్ర పరిణామాలపై తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి అవగాహన కల్పించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో బాల్య వివాహాల వల్ల వచ్చే అనర్థాలు, పిల్లల చదువులు గురించి తెలిపారు. ఈ సదస్సులో అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.విజయకృష్ణ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ విశాలి, వీకర్స్ కాలనీ పిహెచ్సి డాక్టర్ శ్రావ్య, హెడ్మాస్టర్ సత్యనారాయణ, ఎస్సై వెంకటరమణ పాల్గొన్నారు.

దారుణమా! (1వ పేజీ తరువాయి)

వస్తుందన్నారు. వార్డుల్లో ఎక్కడా చేయని పనులకు ఇంజినీరింగ్ అధికారులు బిల్లులు పెట్టడం సరికాదన్నారు. కౌన్సిలర్ రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో సుమారు కోటి రూపాయల నిధులతో చేపట్టిన పనులు కాంట్రాక్టర్ పూర్తి చెయ్యకపోతే ఎందుకు బ్లాక్ లిస్టులో పెట్టడం లేదని ప్రశ్నించారు. 2003 కౌన్సిల్ హయాంలో ఇదే మాదిరిగా పనులు చేయని ఇరువురు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టిన తరువాతే పనులు పూర్తి చేశారన్నారు. అనంతరం పలు అంశాలపై వాడివేడిగా చర్చ సాగింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ రవి, వాసంశెట్టి గంగ, కౌన్సిలర్లు ముప్పన శ్యామలాంబ, ఆకుల కృష్ణబాపూజీ, సత్యభాస్కర్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి ట్రిబ్యునల్

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: తల్లిదండ్రులు, వయో వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007 ప్రకారం వయో వృద్ధుల సంక్షేమం కోసం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ సీనియర్ సిటిజన్ డివిజనల్ ట్రిబ్యునల్, తాడేపల్లి గూడెంలో రెవిన్యూ డివిజనల్ అధికారి ట్రిబ్యునల్ చైర్మన్‌గా మరో ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేశారు. శనివారం రెవెన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్, ఖతీబ్ కౌసర్ బానో ను కన్సిలియేషన్ అధికారులు కొటికలపూడి చిట్టి వెంకయ్య, యం.డి. ముస్తఫా , వంగపండు రామమోహన రావు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు అడ్డాల నాగ సూర్య సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వి.కె. వీరారావు, తాడేపల్లి గూడెం యూనిట్ అధ్యక్షులు కె. బాలకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. రెవిన్యూ డివిజనల్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు సంతృప్తిని వ్యక్త పరిచి తల్లిదండ్రుల సమస్య పట్ల పలు సూచనలను రెవెన్యూ డివిజనల్ అధికారిణి చేశారు. వయో వృద్ధుల సమస్యలపై ప్రతి వారం ఈ ట్రిబ్యునల్ పని చేస్తుందని తెలియజేశారు.

ఈవీఎం గోడౌన్ కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లా కేంద్రమైన ఏలూరు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్ ను శనివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం రిజిస్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్ని మాపకదళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు గౌడౌన్ క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహి స్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర, ఇతర సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలి

విశాలాంధ్ర - గణపవరం: మండలంలో ప్రతి పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంఈఓలు టి.అనురాధ, యర్రంశెట్టి శేషగిరిరావు అన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పాఠశాల కేంద్రంగా ఉపాధ్యాయులు పని చేయాలని పిలుపునిచ్చారు.

క్లస్టర్ సమావేశాలలో భాగంగా అడవికొలను, నిడమర్రు, పెదనిండ్రు కొలనులలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రాంబాబు, నరేష్ బాబు, సత్యానందరెడ్డి పాల్గొన్నారు.

లాటరీ ప్రక్రియలో బార్లు ప్రకటించిన కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: 2025 - 2028 సంవత్సర కాలానికి జనరల్, గీత కులాలకు రిజర్వ్ చేసిన బార్లకు శనివారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా లాటరీ తీసి పేర్లను ప్రకటించారు. జనరల్ కేటగిరిలో 28 బార్లకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా 15 బార్లకు మాత్రమే 62 దరఖాస్తులను వేయడం జరిగింది. 13 బార్లకు ఒక దరఖాస్తు కూడా వేయలేదు. శనివారం నిర్వహించిన బార్ల లాటరీని జనరల్ కేటగిరీలోని 15 బార్లకు, గీత కులాలు, ఉప కులాలకు సంబంధించి మూడు బార్లకు లాటరీ నిర్వహించారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో నాలుగు, నరసాపురం మున్సి పాలిటీ పరిధిలో రెండు, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో 4, తణుకు మున్సిపాలిటీ పరిధిలో 3 బార్లకు ఒక దరఖాస్తు కూడా వేయలేదు. గీత కులాలు,

ఉప కులాలకు సంబంధించి జిల్లాకు మూడు బార్లను కేటాయించగా భీమవరం మున్సిపాలిటీ, తాడేపల్లిగూడెం మున్సి పాలిటీ శెట్టి బలిజ కులస్తులకు, పాలకొల్లు మున్సిపాలిటీ గౌడ కులస్తులకు గతంలో నిర్వహించిన లాటరీ ద్వారా కేటాయిం చారు. కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి ప్రభు కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లు ప్రసాద్ రెడ్డి, అజయ్ కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, బలరామరాజు, ఎం.శ్రీనివాసరావు, రాంబాబు, మణికంఠ రెడ్డి, స్వరాజ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మానందరెడ్డి హోల్ సేల్ మార్కెట్‌ను జేసీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: స్థానిక బ్రహ్మానందరెడ్డి హెూల్ సేల్ మార్కెట్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కర్నూలు నుండి వచ్చిన ఉల్లి పాయలను పరిశీలించారు. కర్నూలులో రైతులు పండిస్తున్న ఉల్లిపాయకు కనీస మద్దతు ధర రాకపోవడంతో మద్దతు ధర కల్పించాలని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ సంద ర్భంగా బ్రహ్మానందం రెడ్డి హెూల్ సేల్ మార్కెట్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి వ్యాపారస్తులు, రైతులతో మాట్లాడారు. కర్నూలు నుండి వచ్చిన ఉల్లిపాయలకు ఎందుకు ధర తక్కువగా ఉంది, రైతులకు ఎందుకు గిట్టుబాటు ధర రావడం లేదు అని పలు విషయాలను వ్యాపారస్తులను, రైతులను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన ఉల్లిపాయలు తడిచి పాడవడం వలన ఉల్లి ధర భారీగా తగ్గిందని, కర్నూలు నుండి ఇక్కడికి తీసుకు వచ్చేసరికి ఉల్లిపాయలు పాడైపోతున్నా

యని అందు వలన ఉల్లిపాయలను ఎవరూ కొనుగోలు చేయడం లేదని వివరించారు. కర్నూలు ఉల్లి రైతులకు కనీస మద్దతు ధర వచ్చేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. అనంతరం తాడేపల్లిగూడెం మండలం బాదంపూడి మార్కెట్ యార్డ్ చెక్ పోస్ట్ ను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.

చెక్ పోస్ట్‌కు సంబంధిం చిన రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు.ఆయన వెంట ఆర్డిఓ కతీఫ్ కౌశల్ భానో, మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ పి.పాపా రావు, జిల్లా మార్కెటింగ్ ఏడి కె.సునీల్ కుమార్, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, బ్రహ్మానంద రెడ్డి రైతు మార్కెట్ సెక్రటరీ గౌతు భాషా, బాదంపూడి చెక్ పోస్ట్ సూపర్వైజర్ కిషోర్, ఉల్లి రైతులు, వ్యాపారస్తులు, తదితరులు ఉన్నారు.

బాల్యవివాహాలు ఉజ్వల భవిష్యత్తుకు విఘాతం

విశాలాంధ్ర-ముదినేపల్లి : బాల్యవివాహాలు ఉజ్వల భవిష్యత్తుకు విఘాతమని కైకలూరు కోర్టు సివిల్ జడ్జి ఎం.శివకిరణ్ పేర్కొన్నారు. ముదినేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేసుకున్న ఆడపిల్లలు గర్భందాల్చితే వారికి అనారోగ్య పరిస్థితులు ఏర్పడతాయన్నారు. చదువుకునే దశలోనే నిర్ణీత వయసు రాకుండా వివాహాల జోలికి వెళ్ళవద్దన్నారు. ఇది వారి ఉజ్వల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకుండా క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఆడపిల్లలు కళాశాలల్లో ఎవరిద్వారానైనా ఒత్తిళ్లకు గురైతే

వెంటనే తల్లిదండ్రులకు చెప్పి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. వారికి సమస్య క్లిష్టమైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. యుక్త వయసులో ఎక్కువగా చదువుపై ఏకాగ్రత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ప్యానల్ లాయర్ పి.పవన్ కాంత్, న్యాయవాదులు డీకేవి గంగాధర్‌రావు, సిహెచ్ జయప్రకాష్, ఎం.రవికుమార్, సిహెచ్ శంకరశాస్త్రి, ఎస్సై వివిస్ వీరభద్రరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల రక్షణ చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ఫోక్సో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై వి క్రాంతి కుమార్ సూచించారు. శనివారం దర్భగూడెంలోని

సెయింట్ పీటర్స్ అండ్ పాల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చిన్నారుల రక్షణ చట్టాల ప్రాముఖ్యత వివరించారు. ఇంటర్నెట్ వినియోగంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల ,విద్యార్థులు పాల్గొన్నారు.

కిశోర వికాసంపై అవగాహన

విశాలాంధ్ర-టి నరసాపురం: బాల బాలికలు కిశోర వికాసం పై అవగాహన కలిగి వుండాలని జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ప్రొటెక్షన్ అధికారి సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు కిశోర వికాసం పై అవగాహన కార్యక్రమం టి నరసాపురం సెక్టార్ సూపర్ వైజర్ వైజర్ ఎం.లక్ష్మీ అధ్యక్షతన

శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాంత్ మాట్లాడుతూ కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాల, కళాశాలల్లో యువశక్తి గ్రూపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బాలల్లో ఆత్మ రక్షణ, విద్యా, పోషకాహారం, బాల్య వివాహాలు, పోక్సో, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, రక్త హీనత గురించి బాల బాలికలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారాలు కిశోర వికాసంపై పాఠశాల, కళాశాలల్లో మహిళా కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి ఎస్డి నిలోఫర్, అంగన్వాడీ కార్యకర్తలు మార్తమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: ఆపదలో ఉన్నవారిని తోటివారికి సహాయం చేసి ఆదుకోవడం మానవత్వమని కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కృష్ణ బలిజ సంఘీయులు బత్తుల చిట్టిబాబు, భారతి లకు శనివారం రూ.20 వేలు ఆర్థిక సహాయం ఆయన అందించారు. సంఘ సభ్యులను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అది నైతిక బాధ్యత అని, ఇటువంటి వారికి సహాయం చేయడం

భగవత్ సేవతో సమానమని చైర్మన్ త్రిమూర్తులు అన్నారు. అనంతరం బత్తుల చిట్టిబాబు, భారతి లకు కార్పోరేషన్ చైర్మన్ త్రిమూర్తులు రూ 15 వేలు, పట్టణ కమిటీ రూ 5 వేలు చొప్పున మొత్తం రూ. 20 వేలను వారికి అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాధికార కమిటీ డైరెక్టర్ వీసం జగదీష్, కృష్ణబలిజ నాయకులు అన్నం నాంచారయ్య, మునగాల సాయిగోపి, ముదరకోల సతీష్, కోలా అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-భీమడోలు: భీమడోలు రైల్వేగేటు సమీపంలో హైవే పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మహిళకు తీవ్రగాయాలు అయ్యాయి. భీమవరం ప్రాంతానికి చెందిన దంపతులు శనివారం బైక్ పై భీమడోలు గ్రామంలోకి కనకదుర్గమ్మ ఆలయం వద్ద డివైడర్‌ను దాటుతున్న సమయంలో విజయవాడ వైపు నుంచి తణుకు వైపు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు వీరి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి ఘటనాస్థలంలోనే మృతి చెందగా, మహిళకు తీవ్రగాయాల య్యాయి. ఆమెను పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. భీమడోలు సీఐ విల్సన్, ఎస్ఐ సుధాకర్ ఘటనా స్థలికి చేరుకుని ప్రమాద వివరాలు, మృతుల వివరాలు సేకరిస్తున్నారు.

మహిళా ఉద్యమ నాయకులు
గారపాటి విమలమ్మ మృతి
ఆశ్రమ్ కళాశాలకు భౌతికదేహం అప్పగింత

విశాలాంధ్ర-ఏలూరు: కమ్యూనిస్టు ఉద్యమ ప్రముఖులు సిపిఐ (ఎమ్) సీనియర్ సభ్యులు, మహిళా సంఘం ఐద్వా నాయకులు గారపాటి విమలమ్మ (89) వృద్ధాప్యం,అనారోగ్యం కారణంగా శనివారం

ఉదయం స్థానిక స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ముందస్తు కోరిక మేరకు ఆమె భౌతిక దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన కోసం ఆశ్రం వైద్య కళాశాలకు కుటుంబ సభ్యులు అందజేశారు.ఆమె భర్త గారపాటి తాతన్న గతంలోనే మరణిం చారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలితరం శాసనసభలో

ఏలూరు నుండి సిపిఐ పక్షాన ప్రజావాణి వినిపించిన అమరులు గారపాటి సత్యనారాయణకు సోదరుడు తాతన్న. నూజివీడు, ఆగిరిపల్లికి చెందిన ప్రముఖ కమ్యూనిస్టు అమరజీవి పాతూరి వెంకటేశ్వరరావుకు స్వయానా సోదరి. ఈమె విద్యా రంగంలో ప్రాథమిక పాఠశాలల్లో సుదీర్ఘకాలం ఉపాధ్యాయులుగా సేవలు అందించారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చీలిక నుండి సిపిఎంలో మహిళా ఉద్యమం ఐద్వాలో, ఉపాధ్యాయ ఉద్యమ యూటిఎఫ్ లో కీలక పాత్ర పోషించారు. విమలమ్మ మరణ వార్త తెలిసిన వెంటనే సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సీపీఎం జిల్లా కార్యదర్శి అరికట్ల రవి, ఏఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస డాంగే ఆమె భౌతిక దేహంపై తొలుత ఎర్ర జెండా కప్పి పూలదండలతో నివాళులు అర్పించారు. సీపీఐ జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు, గేదెల నాగేశ్వర రావు, తదితరులు నివాళులు అర్పించారు. విమలమ్మ మరణం కమ్యూనిస్టు, మహిళా ఉద్యమాలకు తీరని లోటని పలువురు పేర్కొంటూ సంతాపం వ్యక్తం చేశారు.

మక్కినవారిగూడెం, టి నరసాపురం సొసైటీలకు చైర్‌పర్సన్‌ల ఎంపిక

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలోని మక్కినవారిగూడెం, టి నరసాపురం సొసైటీల త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్‌లుగా ఆచంట సూర్యనారాయణ,

జోనుబోయిన సోంబాబు ఎంపిక య్యారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో భాగంగా మండలంలోని 5 సొసైటీలకు గాను 3 సొసైటీల చైర్మన్ లను ప్రకటించగా మక్కినవారిగూడెం, టి నరసాపురం సొసైటీల కమిటీల ప్రకటించలేదు. శనివారం అధికారులు ప్రకటించిన కమిటీల్లో మక్కినవారిగూడెం సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్‌గా ఆచంట సూర్యనారాయణ, పర్సన్‌లు గా నరదల సత్యనారాయణ, దాసరి వెంకటలక్ష్మి, టి నరసాపురం సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ గా జోనుబోయిన సోంబాబు, పర్సన్‌లు గా మోదుగు వెంకట రామారావు, ఉయ్యూరి నాగమైలను ఎంపిక చేశారు. మండలంలో 5 సొసైటీలకు త్రిసభ్య కమిటీ లో ఎంపిక పూర్తయ్యింది.

ఎట్టకేలకు 10 బార్ల ఏర్పాటుకు అనుమతులు

- జిల్లాలో మరో 10 బార్లకు దాఖలు కాని దరఖాస్తులు
- లాటరీ ప్రక్రియ ద్వారా బార్లు ప్రకటించిన కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : ఎట్టకేలకు మూడు సంవత్సరాల కాలానికి ఏలూరు జిల్లాలో పది బార్లు ఏర్పాటుకు లైసెన్స్ అనుమతులు మంజూరు చేశారు. మరో 10 బార్లకు సంబంధించి నిబంధనల ప్రకారం దరఖాస్తులు దాఖలు కాకపోవడంతో వాటి లాటరీ ప్రక్రియ నిలిపివేశారు. ప్రస్తుతం కేటాయించిన బార్లలో 8 ఓపెన్ క్యాటగిరి కాగా రెండు గీత కులాల కేటగిరిలో అనుమతులను జిల్లా యంత్రాంగం మంజూరు చేసింది. ఏలూరు జిల్లాలో కేటాయించిన 20 బార్లలో ఏలూరు నగరంలో ఓపెన్ కేటగిరి కింద 11 బార్లు, రిజర్వేషన్ కేటగిరీ కింద 1 బారు, చింతలపూడిలో 1 బారు, నూజివీడులో ఓపెన్ క్యాటగిరి కింద 4 బార్లు, జంగారెడ్డిగూడెంలో ఓపెన్ క్యాటగిరి కింద 2 బార్లు, రిజర్వేషన్ కేటగిరీ కింద 1 బారు, చింతలపూడిలో 1 బారు కేటాయించారు. వీటిలో చింతలపూడి, జంగారెడ్డిగూడెం ప్రాంతాల్లోని బార్లకు ఏడాదికి రూ.35 లక్షలు లైసెన్స్ ఫీజుగా నిర్ణయించగా ఏలూరు, నూజివీడు ప్రాంతాల్లో బార్లకు ఏడాదికి రూ.55 లక్షలుగా లైసెన్స్ ఫీజు ప్రభుత్వం నిర్ణయించింది. 10 మద్యం బార్లకు సంబంధించి శనివారం 2025 - 28 సంవత్సర కాలానికి స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి లాటరీ తీసి పేర్లను ప్రకటించారు. ఇలా కేటాయించిన వాటిలో ఏలూరు నగరంలో 4 బార్లు, నూజివీడు పట్టణంలో 3 బార్లు, చింతలపూడి పట్టణంలో 1 బారు, జంగారెడ్డిగూడెం పట్టణంలో 2 బార్లు ఏర్పాటు చేయడానికి దరఖాస్తుదారులు లైసెన్స్ అనుమతులు దక్కించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, జిల్లా మద్య నిషేధ మరియు అబ్కారి అధికారి ఏ. ఆవులయ్య, ఏలూరు ఎక్సైజ్ సీఐ ధనరాజ్, ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, కైకలూరు ఈఎస్టిఎఫ్, ఎన్ఫోర్స్మెంట్ సీఐలు, బార్లకు దరఖాస్తు చేసిన 52 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : సత్వర న్యాయం కోసం చట్టాలపై అవగాహనతో పాటు పేదరిక నిర్మూలన కోసం అమలు అవుతున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి పేర్కొన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యా మాద్యూల్ లీగల్ సర్వీసు క్యాంపు ఆన్ నల్సా స్కీములపై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోనే సీతారామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ 3,103 సంఘాలకు రూ 225.17 కోట్లు, స్త్రీనిధి ద్వారా 1935 సంఘాలకు రూ 66.32 కోట్లు, ఉన్నతి స్కీము ఎస్టీ, ఎస్సీ 231 గ్రూపులకు రూ.2.28 కోట్లు,దివ్యాంగ విద్యార్థు లకు 3 టచ్‌ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో భీమడోలు, తాడేపల్లిగూడెం, చింతలపూడి, భీమవరం, నరసాపురం, తణుకు, తాడేపల్లిగూడెం, కొవ్వూరు, పాలకొల్లు, నిడద వోలు మండల సేవాసంస్థల సేవా కమిటీలు పనిచేస్తున్నాయని అన్నారు. ఇటీవల జరిగిన లోక్ అదాలత్‌లో సివిల్ 373 కేసులు, యంబిటిపి 292 కేసులు, క్రిమినల్ 10,896 మొత్తం 11,561 కేసులు పరిష్కరించినట్టు తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అనేక కార్యక్ర మాలు అమలు చేస్తున్నామని, ఈ వ్యవస్థ నియంత్రించేందుకు 1098 టోల్ ఫ్రీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర న్యాయ మూర్తులు, డిఆర్‌డి పిడి ఆర్.విజయ రాజు, ప్రముఖ సీనియర్ న్యాయవాది కానాల రామ కృష్ణారావు, వివిధ శాఖల అధికారులు, ఉద్యో గులు, న్యాయవాదులు, స్థానిక ప్రజలు, మహి ళలు, విద్యార్థిని, విద్యార్థులు, జిల్లా కోర్టు ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో పారిశుద్ధ్య పనులు వేగవంతం

విశాలాంధ్ర -నూజివీడు :నూజివీడు పట్టణంలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసే లక్ష్యంతో గత మూడు రోజుల నుంచి నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో మంత్రి ఓఎస్‌డి ప్రకాశరావు, మంత్రి కార్యాలయ సిబ్బంది నూజివీడు పురపాలక సంఘంలోని శానిటేషన్ సిబ్బందిని, ఆయా వార్డు సచివాలయాల సిబ్బందిని పరుగులు పెట్టిస్తున్నారు. పట్టణంలో పలు వార్డుల్లో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోవడం, రహదారుల మార్జిన్లు చిట్లడవులను తలపిస్తుండడంతో వాటిని శుభ్రం చేయించే పనిలో నిమగ్నం అయ్యారు. భారీ వర్షాలకు నీట మునిగిన వార్డులు వీధుల్లో శానిటేషన్, డ్రైనేజీ శుభ్రం చేయిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. శనివారం బాపు నగర్‌లో ఉదయం 11 గంటలైనా 8మంది సిబ్బందిలో ఇద్దరు మాత్రమే ఉద్యోగ విధుల్లో ఉండగా మిగిలిన 6గురు కనీసం హాజరు పట్టికలో సంతకాలు లేకుండా గైర్హాజరు కావడంతోపాటు సచివాలయంలో అశుభ్రంగా, సచివాలయ ప్రాంగణంలో అడవిని తలపించేలా ఉండడంతో వారికి మెమోలు జారీ చేయమని ఆదేశించారు. వార్డు మొత్తం క్షుణ్ణంగా పరిశీలించగా ఒక అడవిలా ఒక మురికి వాడలా చెత్త పేరుకు పోయి ఒక డంపింగ్ యార్డులా కనిపించడంతో శానిటేషన్ వర్కర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ పై మంత్రి ఓఎస్‌డి ఆగ్రహం వ్యక్తం చేసి అధికారులు వచ్చే సోమవారానికి 13వ వార్డు మొత్తం శుభ్రం చేసి అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.

బీమా పాలసీతో ప్రయోజనాలు

విశాలాంధ్ర-మండవల్లి: ఇన్సూరెన్స్ పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, రూ.20 చెల్లిస్తే రూ.2 లక్షల బెనిఫిట్ వస్తుందని ప్రతి ఒక్కరు ఈపథకాలలో చేరి కుటుంబానికి రక్షణ కల్పించుకోవాలని ఇండియన్ బ్యాంక్ మండవల్లి శాఖ మేనేజర్ కె.గోపాల రావు పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ,ఆర్థిక సేవలు విభాగం వారి ఆదేశానుసారం మండవల్లి మండలంలోని గన్నవరం గ్రామంలో శనివారం గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన,జీవనజ్యోతి భీమా యోజన సామాజిక భద్రత బీమా పథకాల పైన,సైబర్ నేరాల నియంత్రణపైన ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ సామాన్యులకు కూడా బీమా ప్రయోజనాలు అందించాలన్న ఉద్దేశంతో,చిన్న ప్రీమియంతో సురక్ష ఇన్సూరెన్స్ పాలసీలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరూ ఈరోజే సురక్ష పాలసీలను తీసుకొని కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక రక్షణ కల్పించుకోవాలని వారు సూచించారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజనయోజన,(పీఎం ఎస్బివై) ప్రమాద బీమా పథకానికి సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియం చెల్లిస్తే 2 లక్షల మరణ లేదా శాశ్వత అంగ వైకల్య బీమా కవరేజ్ లభిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గుడివాడ వీర రాఘవయ్య (తమ్ము స్వామి) మాట్లాడుతూ సురక్ష పథకాలలో చేరి ప్రతి ఒక్కరూ లబ్ధిపొందాలని కోరారు. బుక్కు కీపర్ పులి శివపార్వతి, మద్దాల జాస్మిన్, ఝాన్సీ, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రణాళికలు (1వ పేజీ తరువాయి)

రాక పోకల ద్వారా ట్రాఫిక్ నియంత్రణకు మార్గం సుగమం అవుతుందన్నారు. స్థానిక రైతు బజారును ఇప్పటికే పునరుద్ధ రించామని, ఈ రైతు బజార్‌ను 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మాంసం దుకాణాలతో సహ పూర్తిస్థాయిలో నిర్వహించే దిశగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. స్థానికంగా పండే వరి, కొబ్బరి, కోకో పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్‌ఎం ఈ పార్కుల ద్వారా, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులకు అనుగుణంగా యూనిట్లు స్థాపనకు ప్రభుత్వ రాయితీలతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని తెలిపారు. కోనసీమ వలసదారుల కేంద్రం ఏర్పాటు చేసి సుమారు 70 సమస్యలు విదేశాలలో నకిలీ ఏజెంట్ల చేతిలో వివిధ రకాలుగా మోసపోయిన, సమస్యల్లో చిక్కుకున్న వారిని భారత రాయబార సంస్థ ద్వారా సంప్రదింపులు జరిపి తిరిగి స్వదేశానికి రప్పించడం ఉపాధి కల్పన కోసం వలస వెళ్లే వారికి మార్గనిర్దేశం చేసేందుకు ఈ కేంద్రం స్థానిక వలసదారులకు ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. స్థానికంగా జీవనోపాదులు పెంపొందించేందుకు కేరళ స్థాయిలో ఇంక్యుబేషన్ సెంటర్ నిర్వహించేందుకు తద్వారా ఉత్పాదకరంగాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. 8,9,10 విద్యార్థుల మంచి కరికులంతో కెరీర్ గైడెన్స్ కొరకు మామిడికుదురు జడ్పీ హెచ్ఎస్ పూర్వపు విద్యార్థి నవీన్ సౌజన్యంతో కెరీర్ డెవలప్మెంట్ గైడెన్స్ ట్రీని రూపొందించి మూడు తరగతుల గదులలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అమలాపురం, మండపేట పురపాలక సంఘాలలో ఒక్కొక్కటి చొప్పున ఒక మెగా వాట్ సోలార్ విద్యుత్ ప్లాంటులను నెట్ క్యాబ్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆర్థిక సహాయంతో నెలకొల్పి విద్యుత్ బిల్లులను ఆదా చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. జాతీయ రహదారి భద్రత పై దృష్టి సారించి బ్లాక్ స్పాట్లు, వంతెనల వద్ద గుర్తించిన ప్రమాదాల నివారణకు చర్యలు వేగవంతం చేసి నట్లు తెలిపారు.

చేతి పంపు చుట్టూ నిర్మాణం

విశాలాంధ్ర - కడియం : కడియం మండలంలోని జేగురుపాడు గ్రామం పారిశుధ్యంలో ప్రత్యేకత సంతరించు కుందని, ప్రజలందరూ సహకరిస్తే, గ్రామానికి ఉన్న పేరు ప్రతిష్టలు నిలబెట్టుకుందామని గ్రామ సర్పంచ్ వై సతీష్ చంద్ర స్టాలిన్ అన్నారు. గ్రామంలో వున్న హ్యాండ్ పైపుల చుట్టూ సిమెంట్ పళ్లాలు లేకపోవడం వలన, అపారి శు ధ్యంగా ఉండడాన్ని గుర్తించినట్లు తెలిపారు. పైపుల చుట్టూ సిమెంట్ పళ్ళాల నిర్మాణాలు మొదలు పెట్టి, కార్య దర్శి శ్రీనివాసుతో కలిసి నిర్మాణాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అపరిశుభ్ర పరిస్థితుల నుండి, వ్యాధులనుండి ప్రజలను కాపాడేవిదంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా తుప్పలు తొలగించి, రోడ్ల ఇరువైపులా పరిశుభ్రంగా ఉండడానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

8న గుర్తింపు లేని రాజకీయ పార్టీలతో సమావేశం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : తూర్పు గోదావరి జిల్లాకు చెందిన గుర్తింపు లేని రాజకీయ పార్టీల సంప్రదింపు వివరాలపై విచారణను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సమక్షంలో 8న అమరావతిలో నిర్వహించను న్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:50 గంటలకు భరత్ ప్రజా స్పందన పార్టీ, 11:00 గంటలకు భారతీయ చైతన్య పార్టీ, 11:30 గంటలకు జై ఆంధ్రా పార్టీ ప్రతినిధులు పూర్తి వివరాలతో వెలగపూడి సచివాలయం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయానికి హాజరుకావాలన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

విశాలాంధ్ర-దేవరపల్లి: క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆత్మస్థైర్యానికి ఎంతో దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడల పై దృష్టి పెట్టాలని దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారి హేమ స్మిత పేర్కొన్నారు. దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ హై స్కూల్ లో శనివారం సాయంత్రం జాతీయ క్రీడోత్సవాల సందర్భంగా రాజమహేంద్ర వరం పొగాకు బోర్డు రీజనల్ పరిధిలోగల దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డి గూడెం-1, జంగారెడ్డిగూడెం-2 పొగాకు వేలం నిర్మాణాధికారులు ఫీల్డ్ ఆఫీసర్లు సిబ్బంది క్రీడలలో పాల్గొన్నారు. హేమ స్మిత మాట్లాడుతూ ఉద్యోగులు నిత్యం ఉద్యోగాన్ని నిర్వహణలో ఉంటారన్నారు. ఆటవిడుపుగా ఉద్యోగులకు క్రీడలు ఎంతో అవసర మని ఆమె అన్నారు. రాజమహేంద్రవరం పొగాకు బోర్డు రీజనల్ పరిధిలో దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం, జంగా రెడ్డిగూడెం-1, జంగారెడ్డి గూడెం-2, ఉద్యోగులు దేవరపల్లి అంబటి సత్యనారాయణరావు జిల్లా పరిషత్ హై స్కూల్లో వాలీబాల్ బ్యాడ్మింటన్ చెస్ క్యారమ్స్ పోటీలలో ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులకు కుర్చీల ఆట చెస్ పోటీలు నిర్వహించామని తెలిపారు విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా బోర్డు ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి పొగాకు వేలం నిర్వహణ అధికారి హేమస్మిత, గోపాలపురం పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారి కిరణ్ మేరా, కొయ్యలగూడెం అధికారి ప్రశాంత్, జంగారెడ్డి గూడెం నిర్వాధికారి సురేంద్ర, రాజమండ్రి పొగాకు బోర్డు రీసన్ పరిధిలోగల ఐదు వేలం కేంద్రాలలో గల ఫీల్డ్ ఆఫీసర్లు సిబ్బంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు

లియో క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం లియో క్లబ్ 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక కార్యక్రమం విజయవంతంగా జరిగిందని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాకినాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ సభ్యులు హాజరై విద్యార్థులకు పలు సూచనలు సలహాలను అందించారు. నూతన సభ్యులు లియో క్లబ్ ద్వారా సేవలు మరింత విస్తరింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డి కిశోర్, ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్ కన్వీనర్ భి వరప్రసాద్, లియో క్లబ్ కో ఆర్డినేటర్. ఎన్ నరేష్, లియో క్లబ్ అడ్వైజర్ పి అన్నపూర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఈ-సేవా కేంద్రం'తో న్యాయ సేవలు సులభతరం : సునీత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తూర్పు గోదావరి జిల్లా కోర్టు ఆవరణలో "ఈ-సేవా కేంద్రం" శనివారం సాయంత్రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, ఈ సేవా కేంద్రం ద్వారా పౌరులు కోర్ట్ సేవలను మరింత సులభంగా పొందగలరని తెలిపారు. అదే విధంగా న్యాయవాదులు వారి వృత్తిలో సమర్థతను పెంపొందించు కోవచ్చని తెలిపారు. ఈ-సేవా కేంద్రం జిల్లా కోర్టుల ఈ-కోర్ట్ ప్రాజెక్ట్ ఫేజ్-III, లెవల్-1 కింద ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు. కేంద్రం ద్వారా న్యాయవాదులు, కక్షి దారులు పౌరులు తమ కేసుల యొక్క స్థితి, తీర్పులు, ఆదేశాల కాపీలు, ఈ-ఫైలింగ్ వంటి కోర్ట్ సంబంధిత సేవలను ఒకే చోట సులభంగా పొందగలరన్నారు. అందువల్ల, అందరికీ న్యాయం అందుబాటులోకి రావడం మరింత సులభమవుతుందనీ గంధం సునీత తెలియ చేశారు. ప్రతి కేంద్ర నిర్మాణానికి రూ. 2,37,890 ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలు ప్రజలకు న్యాయ సేవలను సమగ్రంగా అందించడంలో, అలాగే న్యాయ వ్యవస్థలో సమయాన్ని ఆదా చేయడంలో కీలకంగా ఉంటాయన్నారు. ఈ-సేవా కేంద్రాలు ఈ క్రింది సేవలను అందిస్తాయిలి కేసు స్థితి, తదుపరి విచారణ తేది మరియు ఇతర వివరాలను అందించటం. ఆండ్రాయిడ్ మరియు (ఐఓయస్) కోసం ఈ-కోర్టుల మొబైల్ యాప్పు డౌన్లోడ్ చేయడంలో ప్రచారం మరియు సెలవులో ఉన్న న్యాయమూర్తుల గురించి వివరాలను అందించటం.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హైకోర్టు న్యాయ సేవల కమిటీ మరియు సుప్రీంకోర్టు న్యాయ సేవల కమిటీ నుండి ఉచిత న్యాయ సేవలను ఎలా పొందాలో ప్రజలకు మార్గనిర్దేశం చేయడం. తదితర సేవలు అందిస్తాయి. ఈ కార్యక్రమం లో 9వ అదనపు జిల్లా జడ్జి ఎం. మాధురి,10వ అదనపు జిల్లా జడ్జి ఎస్. ఉమా సునంద, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కే. జానీ భాషా, 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. ప్రకాష్ బాబు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రెడ్డి ప్రసన్న , 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ రెడ్డి , జిల్లా ఏసీబీ కోర్టు జడ్జి ఎల్. వెంకటేశ్వర రావు, ఇతర న్యాయ మూర్తులు, కోర్టు అధికారులు, న్యాయ వాదులు పౌరులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థుల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైనదని జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిత అధికారి శ్రీమతి ఎం. నాగ శిరీష శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలేజీలలో విద్యార్థుల అప్లికేషన్ రిజిస్ట్రేషన్, ప్రిన్సిపల్ OTA (Online Test Approval) పూర్తయిన అనంతరం మాత్రమే, విద్యార్థులు తమ గ్రామ / వార్డు సచివాలయాలలో 5-స్టెప్ వెరిఫికేషన్ చేయించుకోవలసి ఉంటుందని వివరించారు. అర్హులైన గిరిజన విద్యార్థులు సమయానికి అవసరమైన విద్యా ధృవపత్రాలు, ఆదాయ ధృవపత్రం, కుల ధృవపత్రం, ఆధార్ కార్డు వంటి అన్ని అవసరమైన పత్రాలు సమర్పించి, వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసిన విద్యార్థులకే ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రయోజనం అందించబడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని కోల్పోకుండా జాగ్రత్తపడాలని నాగ శిరీష ప్రత్యేకంగా తెలిపారు.

ఆస్తి వివాదం పరిష్కారం : ఆర్డీవో

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : గోకవరం మండలం, అచ్యయ్యపేట గ్రామానికి చెందిన రొబ్బి వెంకట సత్యవతి (72) ఆస్తి వివాదం పరిష్కారమైందని రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ తెలిపారు.శనివారం. ఆర్డీవో కార్యాలయంలో సంబంధించిన పత్రాలను వృద్ధురాలికి ఆర్డీవో అందచేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ సంబంధిత ఘటన వివరాల ప్రకారం, వారసత్వంగా వచ్చిన ఆస్తిని (డోర్ నెం. 6-26) సత్యవతి మూడవ కుమారుడు లక్ష్మి మధుసూదనరావు మోసపూ రితంగా దాన సెటిల్‌మెంట్ (Doc. No.3092/2017) రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. ఈ విషయం వెలుగులోకి రాగానే, సీనియర్ సిటిజన్స్ యాక్ట్ - 2007 ప్రకారం విచారణ జరిపి, ఆ గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వివరించారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి వద్ద అప్పీల్ దాఖలైనప్పటికీ, కలెక్టర్ సదరు అప్పీల్‌ను తిరస్కరించి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఉత్తర్వులను అమలు చేయాలని ఆదేశించారని ఆర్. కృష్ణ నాయక్ తెలిపారు. దీని ఫలితంగా కోరుకొండ రిజిస్ట్రార్ గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి, ఆస్తిని తిరిగి సత్యవతి పేరున రిజిస్టర్ చేశారు. అలాగే గతంలో విధించిన క్రయవిక్రయాల నిషేధాన్ని ఎత్తివేసి, భవిష్యత్తులో ఆస్తిపై లావాదేవీలకు అనుమతించినట్లు ఆర్. కృష్ణ నాయక్ పేర్కొన్నారు.

స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - సీతానగరం: స్వామిత్వ సర్వేను వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులు డివిల్‌పిఓ నాగలత, డివిల్‌డిఓ వీణాదేవి ఆదేశించారు. శనివారం మండలంలో మునికూడలి, ముగ్గుళ్ళ, రఘుదేవపురం గ్రామ పంచాయతీలలో ఆకస్మికంగా డివిల్‌పిఓ, డివిల్‌డిఓ పర్యటించి గ్రామాల్లో జరుగుతున్న స్వామిత్వ సర్వే పై సచివాలయంలో రికార్డులను పరిశీలించి సచివాలయం సిబ్బందిని స్వామిత్వపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎమ్ భారతి ఆధ్వర్యంలో స్వామిత్వ సర్వే పై సమీక్షించారు. రెండవ దశలో 7 పంచాయతీల పరిధిలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను ఖచ్చితత్వంతో వేగవంతంగా చేయాలని ఆదేశించారు. పంచాయతీలలో సిబ్బంది కొరత ఉన్నచోట స్వామిత్వ జరగని పంచాయతీల నుండి సిబ్బందిని సమకూర్చుకుని సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే తహసిల్దార్ ఏ శ్రీనివాస్ కలిసి స్వామిత్వ సర్వేకు సర్వేయర్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి టి శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర- తాళ్లపూడి : తాళ్లపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని మలకపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేసినట్లు తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు. ఈ దాడులు నిర్వహించగా పేకాడుతున్న వారిని 9 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నాలుగు వేల 260 రూపాయలు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసు కున్నట్లు, కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

ఎట్టకేలకు డ్రైనేజీ పనులు ప్రారంభం

విశాలాంధ్ర -తాళ్లపూడి : తాళ్లపూడి మండల పెద్దేవం గ్రామంలో 7వ వార్డు పరిధి లో ఆర్ అండ్ బి రోడ్ ప్రక్క గత కొన్ని రోజులు నుంచి వివాదం కారణంగా ఆగిపోయిన డ్రైనేజ్ పనులు ఎట్టకేలకు తిరిగి ప్రారంభమయ్యాయి. సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణలు ఆగిపోయిన పనులు విషయం లో చొరవ తీసుకుని అధికారులతో మాట్లాడి పునఃప్రారంభించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏ.ఈ సూర్జహాన్, ఈ.ఓ.పి.ఆర్.డి వీరన్న, సెక్రెటరీ సాంబమూర్తి, జనసేన 7వ వార్డు మెంబర్ ముప్పనపల్లి వీరబాబు సమక్షం లో ఎంపీపీ పోసిరాజు వార్డులో పనిని పున ప్రారంభించారు.

జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - సీతానగరం: వైరల్ జ్వరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్య అధికారి డాక్టర్ చైతన్య అన్నారు. డాక్టర్ చైతన్య విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జ్వరాల పై వైద్య సిబ్బంది సర్వే చేస్తుంది అని అన్నారు. ప్రస్తుతం వాతావరణం తుపాను ప్రభావం విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి దీనితో మన ఇంటి చుట్టూ పరిశ్రాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వలు ఉన్నచో పంచాయితీ అధికారులకు వైద్య సిబ్బందే సమాచారం ఇస్తున్నారన్నారు. జ్వరం వచ్చిన వారు మీ దగ్గర్లో ఉన్న ఆయుష్ మందిర్‌లో ఉన్న వైద్య సిబ్బందిని కలిసి రక్త పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఆయుష్ మందిర్ లో మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ జ్వరాల పై నిర్వహిస్తున్న సర్వేలను ఏపటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర -కొవ్వూరు : రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాది కార సంస్థల ఆదేశాలమేరకు మండల న్యాయ సేవ సంస్థ కొవ్వూరు ఆధ్వర్యంలో వాడేపు జోగమ్మ సంస్కృత వేద కళాశాలలో బాల్య వివాహాలపై న్యాయ అవగా హనా సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ కే .నాగలక్ష్మి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల నిషేధ చట్టం గురుంచి అందరు అవగాహన కలిగి ఉండాలని తల్లి తండ్రులు పెళ్లి వయస్సు రాకుండా పిల్లలకు పెళ్లి చేయడం వల్ల చాల ఆరోగ్య పరమైన సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని భవిష్యత్తు అంధకారం అవుతుందని ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి లేదా శిశు సంక్షేమ అధికారికి, మండల న్యాయ సేవాధికార సంస్థకు తెలపాల న్నారు. సీనియర్ న్యాయవాది టి. వి.రమణ మూర్తి, సీనియర్ న్యాయవాది పి భారతి న్యా యవాది రఘురామ్ ప్రిన్సిపాల్ గోరే శంకర్ పాల్గొన్నారు.

భద్రత అంశాలు పాఠ్యప్రణాళికలో చేర్చాలి : శైలజ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : మహిళల భద్రతకు సంబంధించిన అంశాలను, చట్టాల సమాచారాన్ని పాఠ్య ప్రణాళికలో చేర్చాలని, ప్రతివారం విద్యార్థినిలకు వీటిపై తరగతులు నిర్వహించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ సహకారంతో రాజమహేంద్రవరంలోని ఐఎంఏ భవనం (ఫంక్షన్ హాల్)లో శనివారం జరిగిన మహిళల సంక్షేమం, భద్రత, హక్కులపై జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ.... మహిళల భద్రత, సంక్షేమంపై రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాయలసీమ, కాకినాడ జిల్లాల అనంతరం తూర్పుగోదావరి జిల్లాలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థినులు, మహిళలు అనేక రకాల వేధింపులు ఎదుర్కొంటున్నారని, ధైర్యంగా ముందుకు వచ్చి వాటిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్ తో పాటు, 112, 181 కాల్ సెంటర్లు ఉన్నాయని తెలియజేశారు. ఎలాంటి సమస్యనైనా 181 నంబర్ కు కాల్ చేసి చెప్పవచ్చని, "వన్ స్టాప్ సెంటర్స్" ద్వారా మహిళలకు వసతి (షెల్టర్) కల్పించడంతో పాటు కౌన్సిలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఆన్లైన్ స్నేహాల వల్ల ప్రేమలు, పెళ్లిళ్లు పెరిగాయని, వీటివల్ల మహిళలు బాధితులుగా మారుతున్నారని చెప్పారు. మార్ఫింగ్ ఫోటోలు పంపి వేధింపులకు పాల్పడు తున్నారని వీటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఆత్మహత్య వంటి ఆలోచన చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కమిషన్ సభ్యురాలు కె.జయశ్రీ రెడ్డి మాట్లాడుతూ... ఎలాంటి లింకును క్లిక్ చేయకున్నా ఫోన్ కు మార్ఫింగ్ ఫోటోలు రావడం వంటి కేసులు వెలుగుచూస్తున్నాయని, ఇటీవల తన మార్ఫింగ్ ఫోటోలను చూసి ఒక బాలుడు ఆందోళన గురై ఆత్మహత్యాయత్నం చేశారని చెప్పారు. అబ్బాయిలే ఇంత ఆందోళన చెందుతుంటే ఇక అమ్మాయిల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అయితే అధైర్య పడరాదని, ఆత్మహత్య వంటి ఆలోచన చేయకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అదనపు ఎస్పీ ఎన్.బి.ఎమ్. మురళీకృష్ణ మాట్లాడుతూ... జిల్లాలో ఏడు శక్తి టీమ్ లు పనిచేస్తున్నాయని, కళాశాల సమయాల్లో మఫ్టీలో విధులు నిర్వహిస్తూ ఆకతాయిల వేధింపులను అరికడు తున్నామని చెప్పారు. సైబర్ నేరాల నివారణ కోసం 1930 కాల్ సెంటర్ ను, గంజాయి, మాదకద్రవ్యాల సమస్యల పరిష్కారానికి 1972 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్ మాట్లాడుతూ... ఏ సమస్య ఉన్నా 112 నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సై అయ్యప్ప రెడ్డి , అదనపు ఎస్పీ ఎన్ బిఎం. మురళి కృష్ణ, జిల్లా మహిళ, శిశు సంక్షేమ అధికారి టి. శ్రీదేవి, సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్, సీఐ మంగాదేవి తదితరులు పాల్గొన్నారు

ఎంపీడీవో అనుపమకు సత్కారం

విశాలాంధ్ర - కరప : కరప మండల పరిషత్ అభివృద్ధి అధికారినిగా పనిచేస్తున్న మట్టపర్తి అనుపమకు డివిఎల్డిఓగా పదోన్నతి పొందడంతో కరప మండల పంచాయతీ కార్యదర్శులు శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఏవో నరసింహం, పినిశెట్టి వీరభద్రరావు, బ్రహ్మానందం, నిర్మలాదేవి, వరిజ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరిం చారు. ఎంపీడీవోగా పని చేస్తూ కార్యదర్శులకు మార్గ నిర్దేశాలు చేశారని కొనియాడారు.

శ్రీనివాసరావుకు సన్మానం

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఉద్యోగ కాలంలో అంకిత భావంతో అందించే సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని కాట్రేనికోన జడ్పిటిసి సభ్యులు నేల కిషోర్ అన్నారు. కాట్రేనికోన మండల పరిషత్లో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న ఎంహెచ్ఆర్ శ్రీనివాసరావు పదవీ విరమణ సందర్భంగా శనివారం స్థానిక కళ్యాణ మండపంలో సన్మాన సభ నిర్వహించారు. జడ్పీటీసీ, మండల పరిషత్ అధ్యక్షురాలు కోలాటి సత్యవతి తదితరులు శ్రీనివాసరావు సేవలను కొనియాడారు. ఎంపీడీవో వెంకటా చలం అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో శ్రీనివాసరావును సత్కరించారు. తహసీల్దార్ సుబ్బ లక్ష్మి, డిప్యూటీ ఎండిఓ మమత, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, వైసీపీ మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, ఆర్‌డబ్ల్యు ఎస్ఎఇ సుబ్రహ్మణ్యం, కాట్రేనికోన, పల్లంకుర్రు పంచాయతీ కార్యదర్శులు జెవివి సత్యనారాయణ, మండల పరిషత్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర దేవరపల్లి: ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలకు అన్యాయం జరగకుండా ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకొని ఆర్డినెన్స్ తీసుకుని రావాలని ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరు పోగు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం దుద్దుకూరులో ఎంవిఆర్ కన్స్ట్రక్షన్ హాల్లో రాష్ట్ర అధికార ప్రతినిధి కొడవటి బుజ్జిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పేరు పోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సి ఏబిసిడిలు వలన మాదిగలకు అన్యాయం జరుగుతుందన్నారు 32 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఎస్సీ వర్గీకరణ వలన మాదిగలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. 59 కులాలు ఉండగా 15% రిజర్వేషన్ ఉందని అన్నారు. 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని ఈ తీర్పు వలన మాదిగలకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో మాల సోదరులు కోర్టుకు వెళ్ళటం విచారకరమని అన్నారు సుప్రీంకోర్టు తీర్పును దేశంలో తొమ్మిది రాష్ట్రాలు అమలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదికులకు తొమ్మిది శాతం రిజర్వేషన్ కేటాయించారని ఇదే వారవడిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టాలని అన్నారు. నవంబర్ నెలలో విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నామని నాగేశ్వరావు మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొడవటి బుజ్జిబాబు ఎమ్మార్పీఎస్ నేతలు నాగేశ్వరరావు బేడ బుడగల జంగాల రాష్ట్ర నాయకుడు శెట్టి సృజన రావు రాష్ట్ర నాయకులు సిర్ర రాజు బొబ్బిలి వెంకటరాజు ప్రత్తిపాటి రాంబాబు బెల్లం కుల రాజు మట్ట వరసాయి ప్రసాద్ ఎంద్రపాటి ఇశ్రాయేలు రమేష్ గోపాలపురం నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు

ఇంటింటికి కుళాయిలు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ 2.0 ప్రాజెక్టులో భాగంగా ఇంటింటికి త్రాగునీటి కుళాయిలు అందించేందుకు ప్రభుత్వ అధికారులను నియమించింది. దీనిలో భాగంగా స్థల పరిశీలన చేసేందుకు శనివారం పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ప్రభాకర్ రావు ఏలేశ్వరం విచ్చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అధికారులు ఏలేరు ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానంగా నిర్వహిస్తున్న అమృత్ 2.0 పథకం ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కులాయిలని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ఉల్లాస్ అక్షరాంధ్ర పై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక లయన్స్ క్లబ్‌లో ఎంపీడీఓ ఎంవిఆర్ కుమార్ బాబు అధ్యక్షతన వలంటీర్లకు ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీవో కుమార్ బాబు మాట్లాడుతూ మండలంలోని 2,500 మంది నిరక్షరాస్యులు ఉన్నారని తెలిపారు. వారికి విద్యను అందించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఆయా గ్రామాల్లోని అంగన్ వాడీ సెంటర్‌లో,రామాలయం, కమ్యూనిటీ హాల్లో సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు నిరక్షరాస్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ కాశీ విశ్వనాథ్, ఎంఈఓ 2 అచ్చిరాజు, ఏపిఎం జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భక్తజనసంద్రంగా వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తదనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. మజ్జిగ, ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటెంట్ పి రాంబాబు వర్మ, రాపాక శ్రీనివాస్, మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్), ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సిఐ విద్యాసాగర్, ఎస్ఐఐ ఎస్ రాము తన సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉల్లాస్ అక్షరాంధ్రతో నూరు శాతం అక్షరాస్యత

విశాలాంధ్ర - కాకినాడ : ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నగరంలో నూరుశాతం అక్షరాస్యత సాధించడం లక్ష్యమని కాకినాడ కమిషనర్ భావన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం స్మార్ట్ సిటీ మీటింగ్ హాల్‌లో 463 మంది వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. వీరు మొదటి విడతలో ఎంపికైన 4,634 మంది నిరక్షరాస్యులకు విద్య అందించనున్నారు. విద్యను ఏ విధంగా బోధించాలో ఈ శిక్షణలో వలంటీర్లకు మెలకువలు అందించారు. టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె శైలజ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, 'నగరాన్ని నూరుశాతం అక్షరాస్యుల నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. ఈ లక్ష్యం సాధనలో వలంటీర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. వయోజన విద్యా శాఖ ప్రతినిధి రాజేష్ మాట్లాడుతూ, "ప్రతి వలంటీర్ రోజుకు ఒక గంటపాటు సాయంత్రం 5 నుంచి 7 గంటల మధ్య వయోజనులకు చదువు బోధించాలి" అని సూచించారు. కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి వెంకటరాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్రత్తిపాడు కోర్టు న్యాయమూర్తి లంక గోపీనాథ్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ శతాబ్దంలోనూ బాల్య వివాహాలను జరిపించడం దురదృష్టకరమన్నారు. బాల్య వివాహాలు జరిపించిన, ప్రోత్సహించిన వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ చిట్టిబాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో సైతం బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే ఐసిడిఎస్ అధికారులకు, అంగన్వాడీ కార్యకర్తలకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ అవసరాల దేవి , బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బుగతా శివ, చిట్టంశెట్టి పుల్లయ్య, న్యాయవాదులు బి జాన్ బాబు, ఎం రత్నకుమారి, సిడిపిఓ పద్మావతి, డాక్టర్ విజయ, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

సమస్యలపై పవన్ స్పందన అభినందనీయం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామాలను అభివృద్ధి బాట పట్టించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆ దిశగా పలు చర్యలు తీసుకోవడం అభినందనీయమని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్థానిక స్వపరిపాలనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తుందన్నారు. దీనిపై సర్పంచులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సంప్రదించగా సెప్టెంబర్ మొదటి వారంలో విడుదల చేస్తానని హామీని ఇచ్చారన్నారు.

గౌష్పాద క్షేత్రంలో స్నానాలు బంద్

విశాలాంధ్ర -కొవ్వూరు : గోదావరి ఉధృతి కారణంగా కొవ్వూరు గౌష్పాద క్షేత్రంలోని స్నానాలు లేవు వద్దకు భక్తులను అనుమతించడం లేదని తహసీల్దార్ ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన పోలీసులతో కలిపి స్నానాల రేవును పరిశీలించారు. తగిన జాగ్రత్తలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు. పట్టణ పోలీసులు పాల్గొన్నారు

PASSPORT LOST

I, **Shaik Abdul Razak, S/o (Late) Shaik Basha,** residing at Door No. 7-172, Near Ganugula Oil Shop, Chataparru Road, Eluru Mandal, Eluru District, Andhra Pradesh-534004, have lost my original Passport (**No.J6974519**), during house shifting from Chataparru Lalitha Devi Temple area on 30.06.2025. If found, please contact above address or call. Ph:9966566503

వైట్ పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, కరప మండలం, ఉప్పలంక గ్రామం **కొల్లు సత్యవేణి** w/o **శ్రీను** డోర్ నెంబర్ 1-117 అను నేను మా ఉప్పలంక గ్రామం మా ఇంటి నుండి **15-08-2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు X091 8869** నెంబరు గల నా వైట్ పాస్‌పోర్ట్‌ను ఒక కవర్‌లో పెట్టుకుని జిరాక్స్ తీసుకునేందుకు ఉప్పలంక జంక్షన్ కు వెళుతుండగా మార్గ మధ్యలో పోయినది. చుట్టుపక్కల ఎంత వెతికినను కనిపించలేదు, కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేసి, అందజేయగలరు.

Cell : 8096225042

అత్యవసర సమావేశంపై కౌన్సిలర్ల నిలదీత

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మున్సిపల్ వైస్ చైర్మన్ గోకిన సునేత్రాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఊబ జాన్ మోజెస్, సీనియర్ కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ కరణం రాజ్ తదితరులు మాట్లాడుతూ ప్రతినెల సాధారణ సమావేశం నిర్వహించాల్సి ఉండగా అత్యవసర సమావేశం నిర్వహించడం ఏమిటని నెలకు ఒక్క సమావేశం నిర్వహించలేకపోతున్నారని మున్సిపల్ అధికారులను నిలదీశారు. అదేవిధంగా టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించడంలేదని కాంట్రాక్టర్లపై ఏమైనా చర్యలు తీసుకున్నారా అని నోటీసులు ఇచ్చారని కమిషనర్ శ్రీవిద్యను నిలదీశారు. గత సమావేశంలో జీరో అవర్లో పలు సమస్యలపై కౌన్సిలర్లు గళం విప్పినప్పటికీ ఒక్క సమస్య పరిష్కరించలేదని ఇంత నిర్లక్ష్యం ఏమిటని కౌన్సిలర్ ప్రశ్నించారు. మహిళా కౌన్సిలర్లు పాలిక కుసుమ చంటిబాబు రెడ్నం సునీత దొరబాబు, కాళ్ల శ్యామల రెడ్డి, లోవ కుమారి, చిట్టిమాని రాఘవ, నేతల హరిబాబు, సేపెని సురేష్, జట్ల మోహన్, కో ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు, స్వయంవరపు వీరభద్రరావు, పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని మునిసిపల్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారని, పారిశుధ్య కార్మికులను దీప్తిసంపై ఇతర పనులు చేయించడం తగదని తదితర అంశాలపై ఆయా వార్డు పట్టణ సమస్యలపై గళం విప్పారు.

ఎమ్మెల్యే బండారు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రావులపాలెం : సిద్ది బుద్ది ప్రదాత అయిన శ్రీ గణేశుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆకాంక్ష వ్యక్తం చేశారు. శనివారం రావులపాలెంలోని రజకుల వీధిలో సిద్దంశెట్టి సురేష్ నిర్వహించిన గణపతి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. హోమంలో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పోతంశెట్టి రామిరెడ్డి పార్క్ వద్ద నూతనంగా నిర్మించిన గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జక్కంపూడి వారి వీధిలో ఏర్పాటుచేసిన వినాయక మండపం, ఆకులమ్మ ఆలయం వద్ద మేదరి సంఘం వారు ఏర్పాటు చేసిన మండపం, కొత్త కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, నందం సత్యనారాయణ, కొప్పిశెట్టి ప్రసాద్, జక్కంపూడి బాలాజీ, సాధనల శ్రీను, కోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

2న జాబ్ మేళా

విశాలాంధ్ర - మామిడికుదురు : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో 15 రకాల కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారనీ 1000 వరకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. పదవతరగతి, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ, బీటెక్, పీజీ, పూర్తిచేసిన ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాతో హాజరుకావాలని సూచించారు. ఈ జాబ్ మేళా జిల్లా డిఎస్డీఓ హరిశేషు ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. దీప్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోకా రంగారావు, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ జగతా దుర్గా సురేష్ పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పిఠాపురం : సృష్టిలో ప్రతి జీవికి ఓ పరిధి ఉంది అని కానీ మానవ జన్మకు పరిధి లేదని మైసూర్ దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ అన్నారు. పిఠాపురం అగ్రహారంలోని శ్రీపాద అనఘదత్త క్షేత్రంలో ఉత్తరాధికారి దత్త విజయానంద స్వామిజీ చాతుర్ మాస వ్రత దీక్ష మహోత్సవంలో గణపతి సచ్చిదానంద స్వామిజీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీపాద అనఘా దత్త క్షేత్రాన్ని సందర్శించారు. కుటుంబ సమేతంగా దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు బొజ్జ సతీష్, కొండేపూడి ప్రకాష్, సోము సత్తిబాబు, మసకపల్లి రాజా, రావుల రమేష్, కొరుప్రోలు శ్రీను, కౌన్సిలర్లు అల్లవరపు నగేష్, రాయుడు శ్రీను, కోళ్ల బంగారు బాబు రఘురామ కృష్ణంరాజుని మర్యాదపూ ర్వకంగా కలిసి సన్మానించారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక రావులమ్మ నగర్లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్లో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా మూడు చక్రాల ట్రై సైకిళ్ళు 20 మంది దివ్యాంగులకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ప్రతి దివ్యాంగుడుని పేరుపేరునా పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులకు 100 సైకిళ్లు పంపిణీ చేయాలని శనివారం 20 మంది దివ్యాంగులకు అందజేశామని, మిగతా వాటిని అంచలంచలుగా వారికి అందజేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే పెన్షన్లన్నీ పెంచడం జరిగిందని గత ప్రభుత్వ ఫేక్ సర్టిఫికెట్లతో వికలాంగ పెన్షన్ తీసుకుంటున్న వారిని తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అర్హులైన వారికి నష్టం జరుగుతుందని ఈ నెల వరకు నోటీసు ఇచ్చిన వారందరికీ పెన్షన్లు అందజేసి తరువాత అనర్హులను తొలగించే చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జీను మణిబాబు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, నీలం శ్రీను, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, పిలా మహేష్, రాయి సాయి, బద్ది సురేష్, కుంచె తాతాజీ, సాంబత్తుల చంద్రశేఖర్, నండ్ల చిరంజీవి, గెద్దాడ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - మండపేట : 18 సంవత్సరాలు పూర్తయిన యువతీ యువకులంతా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని మండపేట తహశీల్దార్, సహాయ ఓటరు నమోదు అధికారి పీ తేజేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెలా నిర్వహించే ఈ సమావేశానికి అనేక పార్టీల నాయకులు హాజరు కావడంతో సహాయ ఎన్నికల అధికారి తేజేశ్వరరావు ఎన్నికల నియమావళిపై అనేక సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ 2003లో జన్మించి ఇప్పటికే ఓటు హక్కు కలిగి వున్నప్పటికీ కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. 2003 ఓటరు జాబితా ఇంటెన్సివ్ రివిజన్ను ప్రామాణికంగా తీసుకుని కొత్త ఓటర్ల జాబితాను తయారు చేయడం జరుగుతుందన్నారు. మండపేట నియోజ కవర్గం (48)లో 223 పోలింగ్ స్టేషన్లు వున్నాయన్నారు. అయితే తాజాగా మరో 16 పోలింగ్ స్టేషన్లు పెరిగాయని, వీటితో కలుపుకుని 48 నియోజకవర్గానికి మొత్తం 239 పోలింగ్ స్టేషన్లు ఏర్పడనున్నట్టు వివరించారు. ఇప్పటివరకూ ఒక పోలింగ్ బూత్కు 1500 ఓటర్లు వుండేవారన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటర్ల సంఖ్యను 1200కు కుదించడం జరిగిందని, అందుచేత 48 నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్లు పెరుగుతున్నాయని వివరించారు. అనంతరం ఎన్నికల క్లెయిమ్స్ స్టేటస్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్ ప్రపోజల్స్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పందిరి వీర్రాజు, నాళం ఫణి, ఎంటీ రాజు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ పీపి మెహెర్బాబా, టీపీవో కే శ్రీరమ్య, రాయవరం డీటీ ఐ సంధ్య, సర్వేయర్ కుమారి, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

విశాలాంధ్ర - పెద్దాపురం : స్వయంభూ తిరుపతి శృంగార వల్లభ స్వామి ఆలయానికి కాలినడకన వస్తున్న మహిళ మెడలో గుర్తు తెలియని వ్యక్తి ఆమెను బెదిరించి మెడలో గొలుసు చోరీ చేసిన ఘటన శనివారం పెద్దాపురం మండలం చదలాడ-ఉలిమేశ్వరం గ్రామాల మధ్య చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం కాండ్రకోట గ్రామానికి చెందిన ఒబిలిశెట్టి అమ్మల అనే మహిళ వేకువ జామున కాలినడకన స్వామి గుడికి వస్తుంది. మార్గమధ్యలో ఉలిమేశ్వరం-చదలాడ గ్రామాల మధ్యలో ఉన్న పామాయిల్ తోట వద్ద గుర్తు తెలియని యువకుడు ఆమెను అరిస్తే చంపుతానని బెదిరించి మెడలో ఉన్న నాలుగు కాసుల బంగారు గొలుసును అపహరించుకుని పామాయిల్ తోటలోంచి పరారైనట్లు తెలిపారు. మహిళ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మౌనిక తెలిపారు.

నిమజ్జనంలో డిజేకి అనుమతి లేదు :సీఐ

విశాలాంధ్ర - రాజోలు : ఈనెల 6న రాజోలులో జరిగే గణేష్ నిమజ్జనానికి డీజే సౌండ్కు అనుమతి లేదని రాజోలు సీఐ నరేష్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన రాజోలులో మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సుమారు 150 విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయన్నారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలకు సంబంధించి ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాలు ఎత్తును బట్టి రోడ్డు మార్గం, విద్యుత్ తీగలను చూసుకోవాలని, అలాగే మద్యం సేవించి నిమజ్జనానికి ఎవరు రావద్దని హెచ్చరించారు. అలాగే వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందుకు చిన్న పిల్లల్ని ఎవరు నిమజ్జనానికి తీసుకురావద్దని సూచించారు. వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు అధికారులకు నిమజ్జన కమిటీకి సహకరించాలని ఆయన కోరారు.

పరిసరాల పరిశుభ్రతతో దోమల నివారణ

విశాలాంధ్ర - పెదపూడి : వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు మండల కేంద్రం పెదపూడి నుంచి చర్యలు చేపట్టడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి తెలిపారు. శనివారం గ్రామ పెద్దలు ఆరుమిల్లి అమ్మన్న చౌదరి సౌజన్యంతో వివిధ క్రిమి సంహారక, రసాయనాలతో కూడిన ప్రత్యేక ఫార్ములాతో మందు తయారు చేసి పారిశుధ్య సిబ్బందితో గ్రామమంతా పిచికారి చేయించడం జరిగిందని ఎంఎస్ఎన్రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి 'విశాలాంధ్ర'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో దోమలు అరికట్టవచ్చని ఈ మధ్యకాలంలో వస్తున్న వ్యాధుల్లో చాలామటుకు దోమకాటు వలనే అనేక వ్యాధులు ప్రబలుతున్నాయని దోమలు అంత ప్రమాదకరమని డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో ఉషారాణి పాల్గొన్నారు.

టిడ్కో సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - మండపేట : టిడ్కో గృహాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ దుర్గారాణి పేర్కొన్నారు. శనివారం చైర్పర్సన్ దుర్గారాణి గొల్లపుంత రోడ్డులో వున్న టిడ్కో గృహాల్లో పర్యటించారు. అక్కడి ప్రజలు తాము ఎదుర్కొం టున్న సమస్యలను కౌన్సిల్ సమావేశంలో శుక్రవారం వివరించారు. దీంతో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఇబ్బందులకు వెంటనే పరిష్కారం చూపించాలని కమిషనర్, చైర్పర్సన్కు చెప్పడంతో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. పైపులైన్లు లీకేజీ మరమ్మతు పనులను చైర్పర్సన్ పరిశీలించి సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ కాలనీ ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన మరుక్షణమే వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చైర్పర్సన్ వెంట మున్సిపల్ డీఈ కే శ్రీనివాస్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి ప్రతిభకు నగదు ప్రోత్సాహకం

విశాలాంధ్ర - మండపేట : మండపేటలోని విద్యావికాస్ జూనియర్ కాలేజీలో చదువుకున్న పట్టణానికి చెందిన విద్యార్థి షేక్ మొహిద్దీన్ బాబా విజయనగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ ఉచిత సీటు సాధించి కాలేజీకి ఆదర్శంగా నిలిచాడు. ఎంతో కష్టపడి చదివి నీట్ పరీక్షల్లో ర్యాంకు సాధించి మెడికల్ కాలేజీలో సీటు పొందిన మొహిద్దీన్ ప్రతిభకు కాలేజీ యాజమాన్యం కళాశాల ఆవరణలో సత్కార సభ ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షుడు జిన్నూరి సత్యసాయిబాబు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థికి అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. విద్యార్థి ప్రతిభాపాటవాలకు మెచ్చి కాలేజీ డైరెక్టర్ వద్రే సత్యనారాయణ మాస్టారు, కాలేజీ ఇన్చార్జి డీ శ్రీనివాస్లు సంయుక్తంగా రూ.60 వేలు నగదు బహుమతిని అందించారు. చైర్ పర్సన్ దుర్గారాణి, మాజీ చైర్మన్ శ్రీవరప్రకాష్లు మాట్లాడుతూ సాధారణ కుటుంబం వచ్చిన మొహిద్దీన్ ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్టణానికి గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి తోడ్పాటు అందించిన కాలేజీ యాజమాన్యానికి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నాయకుడు వుంగరాల రాంబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొల్లంరెడ్డి సత్యనారాయణ, నాలుగో వార్డు కౌన్సిలర్ గుండు రామతులసి, తాతరాజు అభినందనలు తెలిపారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీవో

విశాలాంధ్ర - కాట్రేనికోన : గోదావరి వరద ప్రభావం తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఓ కొత్త మాధవి అధికారులను ఆదేశించారు. శనివారం ముమ్మిడివరం మండలంలో గోదావరి ఉధృతి వరద ప్రభావ పరిస్థితుల పట్ల ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గోదావరి తాజా వరద పరిస్థితుల నేపథ్యంలో వరద హెచ్చరికలకు అనుగుణంగా గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వరద తాజా పరిస్థితి, సహాయ కార్యక్రమాలు పట్ల రెవెన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, విపరీష్, ఐసిడిఐఎస్, తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపు బారిన పడే ప్రాంతాలలో, తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 8, 9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సిలకు తరలించాలని, ఒక్క గర్భిణీ ఇంటి వద్ద ఉండకుండా మరొకసారి పరిశీలన చేసుకోవాలన్నారు. ఆయా నివాస ప్రాంతాల్లో పర్య టించి ముంపు బాధితులకు అండగా భరోసాగా నిలవాల న్నారు బోట్లు లైఫ్ జాకెట్లు, వంటి జాగ్రత్తలతో సహాయక చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచాలని మత్యశాఖ అధికారులు ఆదేశించారు. గోదావరి నదీపరీవాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోట్లు, మోటరు బోట్లు, స్టీమర్లతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపలుపట్టడం, స్నానాలకు వెళ్లడం లాంటివి చేయరాదని సూచించారు ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, సమస్యను కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగుతుందని డిఆర్ఓ స్పష్టం చేశారు. తాసిల్దార్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పరిశీలన

విశాలాంధ్ర -ఏలూరు : డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక శనివారపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి శనివారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఆహారాన్ని స్వీకరించారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడగాలని సూచించారు. విద్యా ర్థులు క్రమ శిక్షణతో ఉండాలని హితవు పలికారు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను గ్రహించాలని అందుకు ఏకాగ్రత అవసరం అన్నారు. పాఠ్యాంశాల్లో సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఏం కావాలను కుంటున్నారని కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నించారు. ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా చదివి కలను నెరవేర్చుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఐసిడిఎస్ పిడి పి.శారద, ఏలూరు తాహసీల్దార్ గాయత్రి, సిడిపిఓ పద్మావతి తదితరులు ఉన్నారు.

రైతులకు ఎరువుల పంపిణీ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని చిన శంకర్లపూడి గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఎరువుల కొరత కారణంగా రైతులు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన పెద్ద మొత్తంలో ఎరువులను రాష్ట్రానికి సరఫరా చేశారని తెలియజేశారు. ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు సకాలంలో చేరేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. రైతు కష్టానికి అండగా నిలబడటం కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు అందరికీ సరిపడా ఎరువులు అందేలా కృషి చేస్తామన్నారు. అనంతరం అగ్ని ప్రమాద బాధితులకు కాకినాడ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో వంటసామగ్రి, స్మార్ట్ రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్‌లు తదితర అవసరమైన పత్రాలను ఎమ్మెల్యే సత్యప్రభ చేతులు మీదుగా అందజేశారు. తహసీల్దార్ ఎం సూర్యప్రభ, మండల వ్యవసాయ అధికారి జోకా అమృత, కూటమి నాయకులు కొమ్ముల కన్నబాబు, యళ్ళ జగదీష్, మిరియాల శ్రీను, పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధికి కృషి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: జిల్లా సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు సంబంధిత శాఖలు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో "పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ వెర్షన్ 2.0 పై (పిఎఐ 2.0) నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్" లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రపంచవ్యాప్తంగా మానవాభివృద్ధికి 193 దేశాలు కూడుకొని ఒక సూచికను రూపొందించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక దేశాలలో కొన్ని అంశాల్లో అభివృద్ధి చెందినప్పటికీ, భారతదేశ ఆర్థికంగా మూడో స్థానంలో ఉందని సూపర్ పవర్‌గా ఎదగాలంటే లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదరికం కారణంగా ఆకలి, స్త్రీ పురుష సమానత్వం, అందరికీ ప్రాథమిక విద్య, వైద్యం, తదితర అంశాలలో బేసిక్ లక్ష్యాల ను పెట్టుకొని లక్ష్యసాధనకు ముందుకు వెళ్లాలన్నారు. సుస్థిర అభివృద్ధి అనేది మానవ, సామాజిక, ఆర్థిక అంశాలపై ఆధారపడి ఉందన్నారు. లక్ష్యాల సాధనకు సంబంధిత శాఖల భాగస్వామ్యం ఉండాలని సూచించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి మొట్టమొదటి బేస్‌లైన్ పంచాయతీ అభివృద్ధి సూచిక స్థానిక లక్ష్యాలను నిర్దేశించడంలో, కార్యాచరణ అంశాలను గుర్తించడంలో, కావలసిన లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశించిన ఆధారాల ఆధారిత పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీని సులభతరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. 2025 - 26 వార్షిక ప్రణాళికలో భాగంగా నేడు నిర్వహించుకుంటున్న వర్క్ షాప్ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ యొక్క అవగాహన, అమలు మెరుగుపరచడానికి రూపొందించబడిన ఒక శిక్షణా కార్యక్రమని కలెక్టర్ అన్నారు. వర్క్‌షాప్‌లో జిల్లా పంచాయతీ అధికారి రామనాథ్‌రెడ్డి, డ్వామా పిడి కే సి హెచ్ అప్పారావు, హౌసింగ్ పీడీ జి.పిచ్చయ్య, ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ జాన్సన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, జడ్పిటిసి లు, డిప్యూటీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండలంలోని 48 స్వయం సహాయక సంఘాలకు రూ.7.48 కోట్లు రుణాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మ కాయల చిన రాజప్ప అందజేశారు. సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామం డొక్కా సీతమ్మ కళ్యాణ మండపంలో మండల సమాఖ్య ఏపిఎం జగదీశ్వరి ఆధ్వర్యంలో రుణమేళా మెగా చెక్కు అందించే కార్యక్రమం శనివారం చేపట్టారు. కార్యక్రమంలో స్త్రీ శక్తి పథకం అమలుపై కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు మహిళలు పాలాభిషేకం చేసారు. మహిళలకు కూటమి ప్రభుత్వం ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు, స్త్రీలకు కూటమి ప్రభుత్వం ఏ విధంగా అండగా ఉంటూ స్త్రీలను గౌరవించిందనే విషయాలను ఎమ్మెల్యే మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ, కూటమి నాయకులు రాజా సూరి బాబు రాజు, విత్తనాల వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి గుమ్మళ్ల రామకృష్ణ విజయలక్ష్మి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, శెట్టి బలిజ కార్పొరేషన్ నాయకులు పెంకె వెంకటేష్, నూనె రామారావు, తోటకూర శ్రీనివాస్, పాలకుర్తి శ్రీను బాబు, మునిసి శ్రీరాములు, అడబాల కుమారస్వామి పాల్గొన్నారు.

ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా పరసా

విశాలాంధ్ర - అమ లాపురం : ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా పరసా సుబ్బా రావు ఎన్నికయ్యారు. రిపోర్టర్‌గా 35 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న సుబ్బారావు ఈనాడులో దీర్ఘ కాలంగా పనిచేశారు. ప్రస్తుతం సాక్షిటౌన్ రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘంలో ఆది నుంచి పని చేసారు. సెప్టెంబర్ నెల చివరిలో బీహార్‌లో జరిగే నేషనల్ కౌన్సిల్ సమావేశంలో సుబ్బారావు పాల్గొంటారు. పరసా సుబ్బారావు సుబ్బారావు ఐజేయు సభ్యునిగా ఎన్నికవ్వడంపై అమలాపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొండేపూడి సత్యనారాయణ, కార్యదర్శి పట్టికూటి గోవిందరావు, మాజీ అధ్యక్షుడు రంబాల నాగ సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

రైతుల ఎరువులుకి ఆంక్షలా : గిరిబాబు

విశాలాంధ్ర - రౌతులపూడి : రైతులు ఆరుగాలం పండించే పంటలకు ఇచ్చే ఎరువులకి ఆంక్షలు పెట్టి రైతులను ఇబ్బందులు పెట్టడం మంచిది కాదని అధికారులు పార్టీలకు అతీతంగా రైతులకు ఎరువులు సరఫరా చేయాలని నియోజకవర్గ వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రౌతులపూడిలో ఆర్ఎస్ఆర్ కళ్యాణమండపంలో వైసీపీ నాయకులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్‌ను వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో ముద్రగడ గిరి బాబు ఆవిష్కరించారు. గిరిబాబు మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రంలో రైతుల పడుతున్న కష్టాలు చంద్రబాబు పట్టించుకోకుండా రైతులు పై కక్ష సాధింపు చర్య చేపడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివ కుమారి, జడ్పీటీసీ గొల్ల దివానం, వాసిరెడ్డి జమీల్, వాసిరెడ్డి భాస్కర్ బాబు, కాకి నాని, గొల్లు వెంకటరమణ, రాపర్తి రామకృష్ణ, చెన్నాడా సత్తిబాబు, వైస్ ఎంపీపీ సాయి, తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో నివాసం... అమలాపురంలో ఉద్యోగం ...

ఉద్యోగుల తీరుపై కలెక్టర్‌కు విలేకరుల ఫిర్యాదు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడి నాలుగేళ్లు గడుస్తున్న ఈ జిల్లాకు కేటాయించబడిన జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు మాత్రం ఉమ్మడి జిల్లా కేంద్రం వీడి రావడం లేదు. కాకినాడలో దశాబ్దాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న వివిధ శాఖల ఉన్నతాధికారులు ఇప్పటికీ పాత జిల్లా కేంద్రం కాకినాడలోని తిష్ట వేశారు. జిల్లా కలెక్టర్ జెసి, డిఆర్ఓ, ఏవో, జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ వంటి కొద్దిమంది వేళ్ళ మీద లెక్కించే అధికారులు కొత్త జిల్లాలో రేయింబవళ్లు శ్రమిస్తూ జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తుంటే మిగతా ప్రముఖ శాఖల అధికారులు, కలెక్టర్, జెసి, డిఆర్ఓ, ఎస్పి వంటి అధికారుల రివ్యూలకు మాత్రం హాజరవుతూ మిగిలిన రోజులు తమ కార్యాలయాలకు విధులకు డుమ్మా కొడుతూ కాకినాడలోని కుటుంబాలతో కాలక్షేపం చేస్తున్నారని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ పాత్రికేయులతో కలెక్టర్ సమావేశమై జిల్లాలోని ముఖ్య సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి గురించి కష్టపడుతున్న విధానాన్ని కలెక్టర్ వివరించడం పలువురు పాత్రికేయులు జిల్లా ముఖ్య శాఖల అధికారులు అమలాపురంలో ఉండడం లేదని కాకినాడలో కుటుంబాలతో ఉంటూ ముమ్మిడివరంలో ఉన్న కార్యాలయాలకు మొక్కుబడిగా మధ్యాహ్నం 12 గంటలకు వచ్చి మూడు గంటలకు వెళ్లిపోతున్నారని ప్రజలకు పాత్రికేయులు కూడా జిల్లా అధికారులు అందుబాటులో ఉండడం లేదని జిల్లా సమాచారం కోసం ఫోన్ చేసినా కూడా జిల్లా అధికారి సమాధానం ఇవ్వడం లేదని పలువురు పాత్రికేయులు కలెక్టర్ సమావేశంలో ఏకరూపెట్టారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి గురించి పత్రికల్లో రావడంలేదని కలెక్టర్ చెప్పగా మీరు జెసి తప్ప జిల్లా అధికారులు ఎవరూ కార్యాలయాలకు రాటలేదు కనీసం ఫోన్ కూడా అందుబాటులో ఉండడనీ లేదనీ పాత్రికేయులు కలెక్టర్కు కరాకండిగా చెప్పారు. జిల్లాలో ఉండడం లేదని ఏ జిల్లా అధికారి తమకు పరిచయం లేదని ఒకసారి అందరి అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తే అందరిని చూస్తామని పలువురు విలేకరులు కలెక్టర్‌ని కోరగా ఆయన ఆశ్చర్యపోయారు. మీరు చెబుతున్నది నిజమా రేపటి నుండి అందరూ అధికారులు జిల్లాలోనే ఉండేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. కొంతమంది అధికారులు సింగల్ రూములు తీసుకుని అదే తమ నివాసమని చూపిస్తూ వేల రూపాయలు హౌస్ రెంట్ అలోవెన్స్ పొందుతూ ప్రభుత్వాన్ని నిలువునా మోసం చేస్తున్నారని విలేకరులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అన్ని శాఖల ముఖ్య అధికారులు అమలాపురంలోని నివాసం ఉండేలా చర్యలు తీసుకుంటానని త్వరలోనే అన్ని శాఖల అధికారులు విలేకరులతో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేస్తానని కలెక్టర్ మహేష్ కుమార్ హామీ ఇచ్చారు.